# జీవనోపాధులు

... భవితవ్యం

డిసెంబర్ 2015


# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు

1 పేదరిక నిర్మూలన

2 అందరికి ఆహార భద్రత

3 మెరుగైన ఆరోగ్యం

4 నాణ్యమైన విద్య

5 స్త్రీ, పురుష సమానత్వం

6 పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం

7 శక్తి వనరుల లభ్యత

8 గౌరవప్రదమైన పని మరియు ఆర్థిక అభివృద్ధి

9 పరిశ్రమ, పరికల్పన మరియు మౌలిక సదుపాయాలు

10 అసమానతల తగ్గింపు

11 సుస్థిర నగరాలు మరియు సమూహాలు

సుస్థిర అభివృద్ధి కొరకు

## విశ్వ లక్ష్యాలు

12 బాధ్యతాయుత వినియోగం మరియు ఉత్పత్తి

13 పర్యావరణ పరిరక్షణ

14 సాగర వనరుల జీవుల రక్షణ

15 భూతల జీవుల రక్షణ

16 శాంతి, న్యాయం మరియు బలమైన సంస్థలు

17 లక్ష్యసాధనకు భాగస్వామ్యాలు

పేదరిక నిర్మూలన మిషన్ మరియు కార్యకర్తల సమూహం !

# జీవనోపాధులు

*మానవ హక్కుల దినోత్సవం !*

*గీతా జయంతి !*

*మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు ! క్రిస్‌మస్ శుభాకాంక్షలు !*

*నూతన సంవత్సర శుభాకాంక్షలు !*

*BDశర్మ ఆత్మ శాంతించుగాక! ఆయన చూపించిన బాటను అనుసరిస్తాం!*

ఈ డిసెంబర్‌లో పారిస్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో మిలీనియం అభివృద్ధి లక్ష్యాల స్థానాన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (అంతర్జాతీయ లక్ష్యాలు) ఆక్రమిస్తున్నాయి. 2030 నాటికి వీటిని సాధించాలని ఐరాస భావిస్తుంది. పేదరిక నిర్మూలన, ఆకలి నిర్మూలన, ప్రజలందరికీ ఆరోగ్యం, నాణ్యమైన విద్య, లైంగిక సమానత్వం, పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం, చవకైన, పరిశుద్ధ విధానాల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్, గౌరవప్రదమైన పనులు, ఆర్థికాభివృద్ధి, అసమానతల నిర్మూలన, సుస్థిర పట్టణాలు, పరిసరాలు, బాధ్యతాయుతమైన వినియోగం, వాతావరణ మార్పులపై తగిన చర్యలు, సముద్రగర్భ జీవజాలం, నేలపై ఉన్న జీవజాలం పట్ల బాధ్యత ఈ లక్ష్యాలలో కొన్ని. ఈ లక్ష్యాలను సాధించడానికి శాంతి, న్యాయపరిరక్షణ సూచీలుగా ఉపయోగపడతాయి. ప్రతి దేశం ఈ లక్ష్యాలను సాధించడానికి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలి. మానవాళి తోటి మానవాళి పట్ల కలిగి ఉండాల్సిన నిబద్ధత ఇది. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అన్నదానిని పరిశీలించింది.

హెచ్‌జీ వెల్స్ రచించిన 'ద ఇన్విజిబుల్ మ్యాన్' అన్న మంచి పుస్తకాన్ని చదవడం మరవకండి.

ఈ నెల అనుబంధంలో 'బృహత్తర ప్రయత్నం' కింద – 'సహకార ఉద్యమం'ను, క్షేత్రం కింద 'ఈశాన్య ప్రాంతం'ను అందిస్తున్నాము.

ఈ–లింక్స్‌లో భాగంగా 'ఎంపవరింగ్ అండ్ కనెక్టింగ్ ఉమెన్ టు ద వరల్డ్' అన్న వీడియోను, 'యూత్ ఎంప్లాయిమెంట్ అండ్ అన్ ఎంప్లాయ్‌మెంట్' అన్న పుస్తకాన్ని, విలువగొలుసు/ఉపరంగం కింద పసుపు మరియు మత్స్యపరిశ్రమ ఉపరంగం/ఛత్తీస్‌ఘఢ్' ను అందిస్తున్నాము.

ఎప్పటిలాగే ఈ–జీవనోపాధుల కోర్సులో భాగంగా ఈ నెల కూడా సమకూర్చిన రోజువారీ నోట్స్‌ను అందిస్తున్నాము.

ఈ సంచిక చదవడం మీకు ఉపయుక్తంగా ఉంటుందని విశ్వసిస్తూ...

మీ

'జీవనోపాధుల' టీం

**ప్రపంచంలో 795 మిలియన్ల ప్రజలు ఆకలితో బాధపడుతుండగా, అంతకంటే ఎక్కువగా అనగా 800 మిలియన్ల వయోజనులు నిరక్షరాస్యతతో బాధపడుతున్నారు. అదేవిధంగా 204 మిలియన్ల ప్రజలు పనిలేకుండా ఉండగా, అందులో 74 మిలియన్ల యువత ఉన్నారు. దాదాపు 830 మిలియన్ల పేద ప్రజలు రోజుకు 2 డాలర్ల కంటే తక్కువ వేతనంతో జీవిస్తున్నారు.**

(మూలం: 2015 మానవాభివృద్ధి నివేదిక ప్రకారం)




**నిరంతర నిశిత పరిశీలన, పనుల నాణ్యత పెంపుదలలో కీలకంగా పనిచేస్తుంది.**

**ఈ నెల జీవనోపాధులు, అనుబంధాలు మరియు ఈ–కోర్సు**









jeevanopadhulu ... భవితవ్యం


ఎడిటర్ ఇన్ చీఫ్ : జి. మురళీధర్
సీనియర్ ఎడిటర్ : టి. వెంకటేశ్వర్లు
వర్కింగ్ ఎడిటర్ : యస్.లక్ష్మణ్
సంపాదక సాహచర్యం : వి. అరవింద్
: కె. ఛాయా దేవి
: కె. రమేష్

మాతో/మాదారిలో

| | |
|---|---|
| ఎ. ఉమ | వి. మురళీధర్ |
| జి. జానకి | టి. నిర్మల |
| జి. దయానంద్ | సి. రమేష్ |
| వి. దీప్తి | ఎం. రవికృష్ణ |
| కె. భారతి | జి. రవిందర్ |
| బి. మధుసూదన్ | ఎం. లావణ్య |
| పి. మధుసూదన్ | ఎ. వెంకట రమణ |
| కె. మంజుల | కె. శ్రీదేవి |
| కె. కృష్ణ చైతన్య | ఎం. సుగుణశ్రీ |

**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**

**అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ALPL)**

**సహకారంతో**



Contact:
Mobile: 9885499297
web: www.aksharakriti.org,
www.livelihoods.net.in
e-mail: akshara@aksharakriti.org,
jeevanopadhulu@gmail.com

**చిరునామా**
C/o. Akshara Network
for Development Support Services
HIG - II, B-25, F - 6, APHB కాలనీ
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500 044


## ఈ సంచికలో...

**ప్రత్యేకం**


**ఫోకస్: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు** 11

**డా॥ బ్రహ్మదేవ్ శర్మ** 17

నెలనెలా..

సంపాదకీయం 2

స్పందన మరియు న్యూస్ 4

జాతీయ వార్తలు 5

క్షేత్రం - **మాల్వా** 6

సుక్షేత్రం - **కదర్ గిరిజన తెగ**

మథనం - **పేదరిక నిర్మూలన మిషన్ మరియు కార్యకర్తల సమూహం !** 7

సంభాషణ - **ఆమ్‌ఆద్మీ, నిస్సహాయులు, కమ్యూనిటీ లీడర్, క్షేత్రస్థాయి కార్యకర్త,** 8

అభివృద్ధి కార్యకర్త సంభాషణ 10

అభివృద్ధి సంస్థ - **కమ్యూనిటీ ఆర్గనైజేషన్, సహాయక సంస్థ, శిక్షణా సంస్థలు** 18

క్షేత్రంలో - **సంస్థ, పథకం/కార్యక్రమం, సదుపాయం** 19

నూతన జీవనోపాధులు - **స్వీట్‌కార్న్** 20

వ్యాపారం - **వ్యక్తిగత, సమిష్టి, సామాజిక** 20 & 21

జీవన తంత్రం - **ఈ ప్రపంచం ఒక పెద్ద అద్దం వంటిది...** 21

పుస్తకాలు - క్లాసిక్ పుస్తకం : **ద ఇన్విజబుల్ మ్యాన్** 22

లేటెస్ట్ పుస్తకం : **పూర్ ఎకనామిక్స్**

లేటెస్ట్ పుస్తకం : **అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్**

'యోగ'క్షేమం 23

**ఈ-వనరులు:** విలువ గొలుసు విశ్లేషణ : టర్మరిక్ 22
**ఉపరంగం** : ఫిషరీ సబ్-సెక్టార్ ఇన్ ఛత్తీస్‌ఘడ్
**పుస్తకం** : యూత్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ అన్‌ఎంప్లాయ్‌మెంట్
**వీడియో** : ఎంపవరింగ్ అండ్ కనెక్టింగ్ ఉమెన్ టు ద వరల్డ్

బృహత్ ప్రయత్నం : **సహకార ఉద్యమం**
క్షేత్రం : **ఈశాన్య ప్రాంతం**

ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: **159 - 185**



గమనిక: ఇందులో ప్రచురించిన రచనల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి. వాటిని పత్రిక అభిప్రాయాలుగా భావించకూడదు.

## స్పందన




నవంబర్ జీవనోపాధుల పత్రికలో 'సమీకరణ (కన్వర్జెన్స్)' అనే సంచిక చాలా బాగుంది.

మంజుల
అనంతపురం, ఆంధ్రప్రదేశ్



'ప్రధానమంత్రి కృషి సించాయి యోజనా (PMKSY)' 'ప్రతి పంట పొలానికి నీరు' అను కార్యక్రమం ఫలవంతమవుతుందా?

## ➤➤ న్యూస్ ⮜⮜

**✠ ఖరీఫ్ నుంచే పగటి కరెంటు:**

ఈ ఖరీఫ్ సీజన్ నుంచే రైతులకు పగటిపూట తొమ్మిది గంటల కరెంటు ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదే సమయంలో మిగతా వర్గాలకు ఏమాత్రం కోతలు విధించరాదని నిర్దేశించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త సంవత్సరం మొదటి రోజున ఆయన విద్యుత్తు పరిస్థితిపై ట్రాన్స్‌కో, జెన్‌కో డిస్కం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

**✠ తెలంగాణలో 45వేలకు పైగా గృహాలకు కేంద్రం అనుమతి:**

తెలంగాణ రాష్ట్రంలో 45వేలకు పైగా గృహాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అన్ని ఇళ్ళను కేంద్రం మంజూరు చేయటం విశేషం. ఈ నేపథ్యంలో మరికొన్ని ఇళ్ళు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

**✠ స్వయం సహాయక సంఘాల రుణం రూ.10 లక్షలకు పెంపు:**

స్వయం సహాయక సంఘా(SHG)లకు ఇస్తున్న రుణం రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచనున్నట్లు రాష పంచాయతీరాజ్, ఐటీశాఖ మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి త్వరలోనే దీన్ని ప్రకటిస్తారన్నారు.

**✠ వృత్తి నైపుణ్యం వర్సిటీకి కృషి:**

మహిళల కోసం దేశవ్యాప్తంగా 8 జాతీయ వృత్తి నైపుణ్య మహిళా వర్సిటీలు ఏర్పాటుకానున్నాయని కేంద్ర కార్మిక మంత్రి చెప్పారు. టీ-సర్కార్ ముందు కొస్తే అందులో ఒకటి హైదరాబాద్‌లో నిర్మిస్తామని అన్నారు. హైదరాబాద్‌లో నిర్మించే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళన్నింటికీ కేంద్రం సహకారం ఉంటుందని, ఒక్కో ఇంటికి రూ.2.5లక్షలు ఇస్తామన్నారు. మహిళా గ్రూపులకు రూ.50కోట్ల కేటాయిస్తున్నామన్నారు. ప్రతి బస్తిల్లో మహిళా సంఘాలకు, కమ్యూనిటీహాళ్ళు నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం తరపున మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు.

**✠ తెలంగాణకు కరువు నిధులు:**

తెలంగాణకు కరువు నిధులు విడుదల చేస్తామని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం ఇచ్చిన దానికన్నా ఎక్కువ నిధులే ఇస్తామని భరోసా ఇచ్చారు. కేంద్ర కార్మికశాఖ మంత్రి కరువు సహాయంపై మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణలో కేంద్ర బృందాలు పర్యటించాయి. ఆ సమయంలో టీ సర్కార్ కరువు నష్టం అంచనా రూ.2500 కోట్లుగా పేర్కొంది. తర్వాత రూ.3వేల కోట్లని లేఖ పంపిది. దీనిపై అధ్యయం జరుగుతోంది. కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన ఉన్నతిస్థాయి సమావేశాన్ని నిర్వహించి వారంలో తెలంగాణకు నిధులను కేటాయిస్తాము. అని చెప్పారు.

**✠ త్వరలో పంచాయతీలకు నిధుల వరద:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీలకు త్వరలో పుష్కలంగా నిధులు సమకూరనున్నాయని పంచాయతీ రాజ్ ఛాంబర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు నాలుగేళ్ళలో వివిధ పథకాల కింద మొత్తం రూ.25,000 కోట్లు మంజూరు కానున్నాయని అన్నారు.

**✠ త్వరలో సేంద్రీయ వ్యవసాయ కమీషన్:**

సేంద్రీయ ఆహార పంటలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు త్వరలో సేంద్రీయ వ్యవసాయ కమీషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ నాటికి రైతులు ఎక్కువగా సేంద్రీయ వ్యవసాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గోసంరక్షణలో భాగంగా ప్రతి జిల్లాలో ఆవులకు సంబంధించి ఒక వసతి ఏర్పాటు చేస్తామన్నారు. వసతి గృహాలు లేని ప్రాంతాల్లో రూ.10వేల రాయితీపై ఆవులు అందజేస్తామని పేర్కొన్నారు.

(మూలం:ఈనాడు, ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ) ✸

# జాతీయ వార్తలు

**✠ స్వచ్ఛ భారత్ సుంకంతో ప్రభుత్వానికి రూ.329.6 కోట్ల ఆదాయం:**

స్వచ్ఛ భారత్ సుంకంతో ప్రభుత్వానికి ఇప్పటి వరకు రూ.329.6 కోట్ల ఆదాయం సమకూరింది. పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నకుగాను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు. స్వచ్ఛ భారత్ సుంకం కింద ప్రభుత్వం నవంబర్ 15 నుంచి సెస్ వసూలు చేస్తోంది. అప్పటి నుంచి 2016 మార్చి 31లోపు ఈ సుంకం వల్ల దాదాపుగా రూ.3,750 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇలా వచ్చిన ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం అమలు నిమిత్తం కేటాయిస్తామని చెప్పారు.

**✠ 66 లక్షల మంది రైతులకు భూసార కార్డుల పంపిణీ:**

దేశంలో 66 లక్షల మంది రైతులకు ఈ ఏడాది భూసార కార్డులను పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2017 నాటికి 14 కోట్ల మంది రైతులకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. దీనిపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి, ప్రధానమంత్రికి నివేదికను సమర్పించారు. రాష్ట్రాలు, విజ్ఞాన కేంద్రాల ద్వారా ఇప్పటిదాకా వ్యవసాయశాఖ 66 లక్షల రైతులకు వీటిని పంపిణీ చేసినట్లు నివేదికలో తెలిపారు. ఇప్పటిదాకా 60 లక్షల మృత్తికా నమూనాల్ని సేకరించామని, మరో 40 లక్షలు ఆర్థిక సంవత్సరానికి సేకరిస్తామన్నారు. భూసార కార్డులపై దేశంలో అవగాహన పెరిగిందనీ, రైతులు ఆసక్తి చూపుతున్నారు. రైతులు ఎరువులు వాడకంలో సమతౌల్య విధానాన్ని పాటించేందుకు ఈ కార్డుల్లో పోషకాల వివరాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

**✠ సగానికి తగ్గిన భూగర్భ జలాలు:**

దేశంలో భూగర్భ జలాలు దాదాపు సగానికి తగ్గిపోయాయని కేంద్ర జల వనరులు, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళన మంత్రిత్వశాఖ పేర్కొంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని 14,346 బావులను పరిశీలించగా అందులో 46 శాతం బావుల్లో భూగర్భ జలాలు అడుగంటాయని తెలిపింది. కేంద్ర భూగర్భ జలాల బోర్డు (CGWB) 2015 వర్షాకాలం ముందు మైదాన ఈ వివరాలను సేకరించిందని పేర్కొంది. వీటిని 2010 నుంచి 2014 వరకు సేకరించిన సమాచారంతో పోల్చినప్పుడు 46 శాతం తక్కువగా ఉన్నట్టు తేలిందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అస్సాం, చండీఘఢ్, దాద్రా నగర్ హవేలీ, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, మేఘాలయా, పుదుచ్చేరి, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో పరిశీలించిన బావుల్లో 50 శాతం భూగర్భ జలాలు అడుగంటాయని తెలిపింది.

**✠ యువత నైపుణ్యం పెంపునకు 'సెంచూరియన్'తో కేంద్రం ఒప్పందం:**

యువతకు వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు సెంచూరియన్ విశ్వవిద్యాలయంతో కేంద్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం వచ్చే మూడేళ్ళలో లక్ష మంది యువతకు సెంచూరియన్ వర్సిటీ ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఈ మేరకు ఒప్పంద పత్రాన్ని సంబంధితశాఖ మంత్రి ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యక్షుడికి అందజేశారు. సెంచూరియన్ వారి 'గ్రాంతరంగ్' వృత్తి విద్యా కేంద్రం ద్వారా ఈ ఒప్పందం అమలు చెయ్యాలని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో గ్రాంతరంగ్ సంస్థ ప్రతిష్ట పెరిగిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**✠ మత్స్య పరిశ్రమ కేంద్రం బాసట:**

మత్స్య పరిశ్రమ అభివృద్ధితో దేశంలో నీలివిప్లవాన్ని సృష్టించటం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం రూ.3000 కోట్ల విలువైన వరాలను ప్రకటించింది. దీనివల్ల దేశంలోని 1.45% కోట్ల మంది మత్స్య కారులకు లబ్ధి చేకూరనుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో చేపలు, రొయ్యల పెంపకం, సముద్రంలో చేపల వేట తదితర కార్యక్రమాల అభివృద్ధికి కేంద్రం ఒక సమీకృత పథకాన్ని అమలు చేయనుంది. నీలి విప్లవం లక్ష్యంగా 'జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి సంస్థ' చేపట్టే అన్ని కార్యక్రమాలనూ ఈ పథకంలో భాగం చేయనున్నారు. ఐదేళ్ళపాటు అమలయ్యే ఈ సమీకృత పథకానికి ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో (2007-12) మత్స్య పరిశ్రమ అభివృద్ధికి నిర్ధారించిన నాలుగుశాతం వార్షిక వృద్ధిరేటును 6-8శాతానికి పెంచాలన్న లక్ష్యంతో ఈ పథకం అమలవుతుందని ఒక ప్రకటనలో వెల్లడించారు. దీనివల్ల మత్స్యకారులతో పాటు అనేక అనుబంధ రంగాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. మనదేశంలో 1950-51లో 7.5 లక్షల టన్నులుగా ఉన్న చేపల ఉత్పత్తి 2014-15 నాటికి 1.7 కోటి టన్నులకు పెరిగిందనీ, 2014-15లో ఎగుమతుల ద్వారా రూ.33,141 కోట్ల ఆదాయం సమకూరిందని ఈ ప్రకటనలో తెలిపారు. ప్రపంచ చేపల ఉత్పత్తిలో 6.3శాతం వాటాతో, వాణిజ్యంలో 5 శాతం వాటాతో మనదేశం రెండో అతిపెద్ద చేపల ఉత్పత్తిదేశంగా, రెండో అతిపెద్ద ఆక్వాకల్చర్ (చేపలు, రొయ్యల పెంపకం) దేశంగా పేరొందింది.

**✠ 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలవుతున్న జాతీయ ఆహార భద్రతా చట్టం:**

ప్రతిష్టాత్మకమైన జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని (NFSA) దేశంలోని 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అమలు చేస్తున్నాయని కేంద్రం తెలిపింది. మిగిలిన 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు త్వరలోనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రస్తుతం 11 కోట్ల కుటుంబాలు, 53 కోట్ల మంది NFSA కింద లబ్ధి పొందుతున్నారని తెలిపింది.

**✠ 'రూ.10 లక్షల పరిమితి'లో ఏటా రూ.500 కోట్లు ఆదా - వంట గ్యాస్ రాయితీ:**

పన్ను విధించతగ్గ ఆదాయం ఏడాదికి రూ.10 లక్షలకు మించి ఉన్న వారికి వంటగ్యాస్ రాయితీ నిలిపివేసే దిశగా కేంద్రప్రభుత్వ తీసుకున్న తాజా నిర్ణయంతో ఏటా రూ.500 కోట్లు ఆదా అవుతుందాయనీ 'భారత పరపతి ప్రమాణాల సంస్థ (ఇండియన్ క్రెడిట్ రేటింగ్స్ ఏజెన్సీ - ఇక్రా) అంచనా వేసింది. ప్రస్తుతం ఒక్కో సిలిండర్‌కు రాయితీ కింద అందుతున్న మొత్తం తక్కువగానే ఉండటంతో అధికాదాయ వర్గాలపై తాజా నిర్ణయం ప్రతికూల ప్రభావమేమి చూపబోదని కూడా అభిప్రాయపడింది. గత మూణ్నెళ్లుగా ఒక్కో సిలిండర్‌పై రాయితీ కేవలం రూ.150 నుంచి రూ.190 మధ్యే ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. మరోవైపు, ప్రధానమంత్రి విజ్ఞప్తి మేరకు ఇప్పటికే 57.5 లక్షల మంది వినియోగదారుల రాయితీని వదులుకున్న నేపథ్యంలో తాజాగా కేంద్రం విధించిన ఆదాయ పరిమితిలోకి రాయితీని స్వచ్ఛందంగా వదులుకున్నవారు చాలామందే వస్తారని సూచించింది. దీంతో వారి వాటా (వదులుకున్న రాయితీ) తాజా ఆదా లెక్కల్లోకి రాబోదని వివరించింది. ✸

# మాల్వా



'మాల్వా' భారతదేశంలోని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గల అగ్నిపర్వత పీఠభూమి ప్రాంతం. ఈ ప్రాంతానికి హద్దులుగా పశ్చిమాన వాగద్ మరియు గుజరాత్, దక్షిణాన మరియు తూర్పున వింధ్యా పర్వతాలు, ఉత్తరాన బుందేల్‌ఖండ్ ఉన్నాయి. ఈ ప్రాంతం మధ్యప్రదేశ్‌లో గల అగార్, దేవాస్, ధార్, ఇండోర్, జాబువ, మంథ్సూర్, నీముచ్, రాజ్‌ఘర్ రాట్లామ్, షాజాపూర్, ఉజ్జయిని జిల్లాలు, గున మరియు షిమోర్ జిల్లాల్లో కొంత భాగంతో పాటు రాజస్థాన్ రాష్ట్రంలో జాలావర్ జిల్లా, బన్స్వారా మరియు చిత్తోర్‌ఘర్‌లో కొన్ని ప్రాంతాలను కలిగి ఉంది. ఇండోర్ ఈ ప్రాంతపు ముఖ్య పట్టణం.

మాల్వా అనే పేరు పూర్వపు గిరిజన తెగలలో 'మాలవాస్' అను తెగ నుండి వచ్చింది. మాలవాస్ అంటే సంస్కృతంలో 'లక్ష్మీదేవిలో ఒక భాగం' అని అర్థం. ఈ ప్రాంతం ఉష్ణోగ్రతలు వేసవి 35° సెం॥ల నుండి 40° సెం॥ల వరకు ఉంటూ సరాసరి వర్షపాతం సంవత్సరంలో 140 సెం॥మీ ఉంటుంది. మాల్వా ప్రాంతం 81,767కి॥మీల వైశాల్యం కలిగి 2001 స॥ర జనాభా లెక్కల ప్రకారం 18.9 మి॥ జనాభా కలిగి ఉంది.మాల్వా మాతృభాష 'మాల్వి' అయినప్పటికీ పట్టణాలలో చాలా వరకు హిందీ మాట్లాడుతారు. ఈ ప్రాంతంలో షియా ముస్లింలకు చెందిన 'దావూదిబోరా' అనే వారు ఎక్కువగా ఉంటూ గుజరాత్, రాజస్థానీ మరియు మరాఠి వివిధ సంస్కృతులను కలిగి ఉంటుంది. మరియు వివిధ సంస్కృతులు కలిగిన గిరిజన తెగలు కూడా ఎక్కువగా ఉన్నాయి. లావని మరియు నిర్గుని జానపద గీతాలు స్వాంగ్ నృత్యం మరియు మందన చిత్రలేఖనం మొ.వి. ప్రసిద్ధ చెందినవి. సింహస్థ మేళా మరియు గంగాగోర్ ఉత్సవాలు ఇక్కడ పండగలు.

సిగార్ (881మీ), జనపవ (854మీ) మరియు ఘజరి (810మీ) ఇక్కడ ఎత్తైన పర్వతాలు అలాగే మహి, చంబల్, బేత్వా, ధాసన్, కెన్ మొ.వి నదులు ముఖ్యమైనది. 'సంబార్' అనే జంతువు సాధారణ అడవి జంతువు. ఇచ్చట మహాకాళి ఆలయం, కాశీదాస్‌కోట, బాత్రిహరి గుహాలు, బోజషాల మసీద్ మొ.వి ముఖ్యమైన సందర్శన కేంద్రాలు ఉన్నాయి.

మాల్వా ప్రాంతం వ్యవసాయధార ప్రాంతం. ఇక్కడ ప్రధానంగా గోధుమలు మరియు జొన్నలు ముఖ్య ఆహారపంటలు. ఇవికాకుండా ధాన్యం, మినుములు, కందులు, నువ్వులు, జొన్నలు, మొక్కజొన్న, పెసలు, ముతక జొన్న, సోయాబీన్, అవిసె, చెరుకు, ఆలుగడ్డలు, వేరుశనగ మరియు కొన్నిరకాల పప్పుధాన్యాలు కూడా పండును. అలాగే ఆలుగడ్డలు, జొన్నలు వాణిజ్య పంటలుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనులు ఎక్కువగా వ్యవసాయంపైనే కాకుండా వేట, వ్యవసాయ కూలీ, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. అలాగే వీరు అడవి నుండి తేనే, విప్పపూలు, జిగురు, వివిధ రకాలైన పళ్ళు, కాయలు మరియు వేర్లు పొందుతారు. చాలా మంది గిరిజనులు అడవి నుండి తెచ్చిన కలపను వంట చెరుకుగా పట్టణాలలో అమ్మకాలు చేసి ఆదాయం సంపాదిస్తున్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ సంబంధిత ఉత్పత్తుల పరిశ్రమలు, రసాయనాలు, డీజిల్ ఇంజన్ కంపెనీలు, స్టీలు మొ.వి పరిశ్రమలతో పాటు పేపర్‌తో తయారు చేయు వస్తువులు మరియు బొమ్మల పరిశ్రమలు కూడా ఉన్నాయి. ఇక్కడ మహేశ్వరి చీర మరియు మందసోర్ దుప్పట్లు ప్రాచుర్యంలో ఉన్నవి. ఇక్కడ గిరిజనులు ఎక్కువగా హస్తకళలపై ఆధారపడి జీవించేవారు చాలా ఉన్నారు.

మాల్వా ప్రాంతం సాంప్రదాయాలు, సంస్కృతితో పాటు ప్రకృతి సంపదను కలిగి ఉంది. ఇక్కడ చాలా కాలంగా స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వ సంస్థలు ప్రజలకొరకు సామాజికపరమైన, ఆర్థికపరమైన అభివృద్ధి పథకాలు, కార్యకలాపాలు చేపడుతూ ఆదాయాలు పెంచే మార్గంలో పనిచేస్తున్నాయి. ✸



# కదర్ గిరిజన తెగ



'కదర్ గిరిజన తెగ' దక్షిణ భారతదేశంలో నివాసులై ఉంటారు. వీరు ఎక్కువగా కేరళలో వేయనాడ్, పాలక్కాడ్ జిల్లాలతో పాటు పశ్చిమ కనుమలలో కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల అటవీ ప్రాంతాలలో ఉన్నారు. వీరిని గుర్తించడం కొంచెం కష్టతరమైనప్పటికీ చాలా మంది కదర్‌లు నీగ్రోపోలికలు కలిగి ఉండి, ఆస్ట్రిక్ తెగకు చెంది ఉంటారు. వీరి జానపద గీతాలు సుమారు 1500 సంవత్సరాల క్రితం నుంచి ఉన్నాయి. వీరు తమిళం మరియు మళయాలం భాషలు మిశ్రమమైన ద్రావిడన్ భాష మాట్లాడుతారు.

వీరు ఎత్తైన అటవీ ప్రాంతంలో నివసిస్తూ వేట ప్రధాన వృత్తిగా, ఆహారం కోసం సంచరిస్తూ ఉంటారు. వీరు అంతరించి పోతున్న ఆరు ప్రధాన తెగలలో ఒకరుగా గుర్తించబడ్డారు. వీరు సంచార జీవులుగా ఉంటూ ఇతర ఆదివాసీ తెగలతో సంబంధాలను కలిగి ఉంటారు. వీరి నివాసాలు త్రిభుజాకారాలలో ఉంటూ వెదురు మరియు ఆకులతో నిర్మించబడి ఉండి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతంకు మారుటకు అనుకూలంగా ఉంటాయి. వీరు అటవీ ప్రాంతాలలో ఉండుట వలన వ్యవసాయం వీరికి తెలియదు. వీరి సమాజంలో వివాహానికి ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుంది. బహుభార్యత్వం అమలులో ఉంటుంది. వీరు 'కాళీ మాత'ను ఆరాధిస్తారు. అలాగే ప్రకృతిని కూడా ఆరాధిస్తారు. చనిపోయే వారిని ఒక పద్ధతిలో పూడ్చి పెట్టుట మరియు వారికి కర్మ చేయుట వంటివి ఎక్కువగా నమ్ముతారు.

వీరు అటవీ నుండి ముఖ్యంగా తేనె, మైనం, సగ్గు, యాలకులు, అల్లం మరియు గొడుగు కర్రలు సంపాదించి వర్తకులకు అమ్ముతుంటారు. శీతాకాలంలో తేనె ఎక్కువగా ఉత్పత్తి కావడంతో అడవిలో నివసించేవారు. ఈ మధ్యకాలంలో అటవీ ఉత్పత్తుల సేకరణ తగ్గడం వలన వీరు అటవీ అంచులలో లేదా మైదాన ప్రాంతాలకు దగ్గరగా ఉంటారు. అదీకాకుండా సంచారం చేస్తూ ఆహారం సంపాదించడం మాని మైదాన ప్రాంతవాసుల ఆహార అలవాట్లను అనుసరిస్తూ కూలీ పనులు మరియు వస్తువుల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బుతో జీవిస్తున్నారు.

ఈ మధ్యకాలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాల వలన చాలా మంది గిరిజనులతో పాటు వీరు కూడా తమ జీవనోపాధులను పెంచు కుంటున్నారు. వీరిలో చాలా మంది కాఫీ, కర్రపెండలం తోట పెంపకం చేపడుతున్నారు. ఇవేకాకుండా కదర్‌లు కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో అటవీ శాఖలయందు సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు.

వీరు పూర్తిగా సంచార జీవులుగా జీవించడం వలన స్థిరమైన జీవనోపాధులతో ఎక్కువ రోజులు నిలవలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ మధ్యకాలంలో అడవులను టేకు తోటలు పెంపకంనకు మరలించడంతో ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుటకు కృషి చేస్తుంది.

ఇప్పటికి కూడా చాలా మంది కదర్‌లు ఆహారం కోసం సంచరిస్తూ కొన్ని సార్లు ఒట్టి చేతులతో తిరిగి వస్తున్నారు. అంతేగాకుండా ఆహారం కోసం మరియు దుస్తుల కోసం మైదాన ప్రాంతవాసులపై ఆధారపడుతున్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వారికి అందుబాటులో లేవని వారు గుర్తిస్తున్నారు. ✸

## మథనం

# పేదరిక నిర్మూలన మిషన్ మరియు కార్యకర్తల సమూహం !

మానవ హక్కుల దినోత్సవం !

*వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు ! గీతా జయంతి శుభాకాంక్షలు !*

*మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు !*

*క్రిస్మస్ శుభాకాంక్షలు ! నూతన సంవత్సర శుభాకాంక్షలు !*

మోడీ సాధించారు – కాబూల్‌లో ఉదయం అల్పాహారం, లాహోర్‌లో మధ్యాహ్న భోజనం, ఢిల్లీలో డిన్నర్ – ఎవరు ఊహించారు ? విదేశాంగ దౌత్యంలో ఓ నూతన ఒరవడి! మనం దక్షిణ ఆసియాలో ఒక ఆర్థిక, సాంస్కృతిక సమాఖ్యగా తయారు కాగలమా?

ఆఫ్ఘనిస్తాన్ నూతన పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకోవడంలో మనం సహాయపడ్డాం. మనం కూడా ఒక కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకునే పనిలో ఉన్నాం.

మనకంటూ ఒక పూర్తిస్థాయి సాధికార చట్టబద్ధ పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించగలమా? అదీ దేశవ్యాప్తంగా! గిరిజన, గ్రామీణ, పట్టణ (TRU) ప్రాంతాలకు? TRU పేదరిక నిర్మూలన! పేదలలో నిరుపేదల నుంచి దీన్ని ప్రారంభించగలమా? నిజమైన TRU అంత్యోదయ! గిరిజన, గ్రామీణ, పట్టణ అభివృద్ధి! గిరిజన, గ్రామీణ, పట్టణ జీవనోపాధులు! అదే జాతీయ జీవనోపాధుల మిషన్! అదే జాతీయ నైపుణ్య మిషన్ ! అదే జాతీయ స్వయం ఉపాధి మిషన్! దీని వల్ల పేదరిక నిర్మూలన కోసం గ్రామ పంచాయితీల నుంచి తప్పనిసరిగా నిధులు! ప్రతి వ్యక్తికీ ఏడాదికి రూ.488 నుంచి కనీసం రూ.100 గ్రామ పంచాయితీల నుంచి వస్తే, కనీసం 20%! అంటే MGNREGS, జాతీయ జీవనోపాధుల మిషన్ కలిసిమెలిసి పని చేయడం! అంటే ICDS, PDS కలిసి NLMతో పని చేయడం! అంటే సామాజిక న్యాయం, NSAP, NLM కలిసి మెలిసి పని చేయడం. NLMలో జీవిత చక్ర సహాయం. గిరిజనులు, వికలాంగులు, వృద్ధుల సమ్మిళితం. స్మార్ట్ సిటీలు, స్మార్ట్ గ్రామాలు, స్వచ్ఛ భారత్ మిషన్, జాతీయ జీవనోపాధుల మిషన్ కలిసి పని చేయడం. రాబోయే 10–15 ఏళ్లలో 150 మిలియన్ కుటుంబాలకు ప్రతి కుటుంబానికి సుమారు రూ.25,000 వంతున అంకితం చేయడం. అంటే ఏడాదికి రూ.20,000–30,000 కోట్లు! లేదా భారత ప్రభుత్వం నుంచి రూ.15,000–20,000 కోట్లు ! కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కేవలం 15%!

గిరిజన, గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ (PRM) లేదా జీవనోపాధుల మిషన్ అంటే జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థాయిలో ఒకే నిర్వహణా వ్యవస్థ. దీని వల్ల నిర్వహణాపరమైన భారం చాలా వరకు తగ్గిపోతుంది. దీని వల్ల సమగ్ర, సమిష్టి విధానాల ద్వారా ఉమ్మడి ఆదేశాలుంటాయి. జిల్లాకు కిందిస్థాయిలో మిషన్ నిర్మాణం బ్లాక్ మరియు పట్టణ సంస్థల పరిధిలో ఉంటుంది.

ఇందుకోసం ప్రతి 1500–3000 కుటుంబాలకు ఒక ఇంటిగ్రేటర్–ఫెసిలిటేటర్‌ను, ప్రతి 100–200 కుటుంబాలకు ఒక అనిమేటర్‌ను, ప్రతి 100–200 కుటుంబాలకు ఒక ట్రెయినర్/ప్లానర్‌ను, ప్రతి 50–100 కుటుంబాలకు ఒక పారాప్రొఫెషనల్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మనకు నైపుణ్యాలు, సామర్థ్యాలు, పరికరాలు కలిగిన ఈ స్థాయి మానవ వనరులు తయారు చేసుకునేందుకు పూర్తిస్థాయి కమ్యూనిటీ విశ్వవిద్యాలయాలు అవసరం. మన సమస్యలు, మన ఆకాంక్షలు, మన అనుభవాలను నిరంతరం ప్రసారం చేయడానికి మనకు పూర్తిస్థాయి ఛానెళ్లు అవసరం. మనకు ఒక పూర్తిస్థాయి సామర్థ్య నిర్మాణ వ్యవస్థ – శిక్షణా కేంద్రాలు, రిసోర్స్ పర్సన్స్, కార్యాచరణ ప్రణాళికలు, మాడ్యూల్స్, పరికరాలు, కేస్ స్టడీలు, చిత్రాలు, వీడియోలు, పాటలు, కథలు, ఇంటిగ్రేటర్లు/కోఆర్డినేటర్లు అవసరం.

మనకు గ్రామ, క్లస్టర్, బ్లాక్/మండల, పట్టణ సంస్థలు; జిల్లా, రాష్ట్ర స్థాయిలో వాటికవే నమూనాగా నిలిచే, స్వయం సహాయక, స్వయం ఆధారిత బృందాలు, సమాఖ్యలు అవసరం. సంస్థలు అతి తొందరగా ఏర్పడి, అవి కార్యాచరణలో పాల్గొని వ్యాపారాలుగా పరివర్తనం చెందాలి. వాటిలో సమ్మిళితం, లైంగిక అంశాలు, ఆహారం, పోషకాహారం, ఆరోగ్యం, నీరు, పారిశుద్ధ్యం, చాకిరీ తగ్గింపు, ప్రజలకే నిధులు, సూక్ష్మ ప్రణాళికలు, దుర్భర పరిస్థితులను తగ్గించే ఉపాయాలు, బ్యాంకు లింకేజీలు, బీమా, ప్రస్తుత జీవనోపాధులు (వ్యవసాయం, ఉద్యానపంటలు, పశుసంపత్తి, పాడి పరిశ్రమ, అటవీ/కలపేతర అటవీఉత్పత్తులు, చేపల పెంపకం, సూక్ష్మ పరిశ్రమలు, సేవాదారులు, సాంప్రదాయ వృత్తులు మొ.వి) సమిష్టీకరణ, స్థానిక విలువల జోడింపు, సున్నితత్వం పెంపొందించడం, హక్కులు, అధికారాలు, పథకాల కోసం సమీకరణ, సమస్యల పట్ల స్పందన, పంచాయితీ రాజ్ సంస్థలతో కలిసి పని చేయడం మొదలైనవి ఉంటాయి.

ఇందుకోసం దేశవ్యాప్తంగా ప్రణాళిక, సహకారం నిమిత్తం పేదరిక నిర్మూలన కార్యకర్తల సమూహం అవసరం. ఇందుకోసం స్థానిక ప్రణాళికలు, మదింపు, అమలు, పర్యవేక్షణ, ఆడిటింగ్ అవసరం. ఇందుకోసం పారదర్శకతను, జవాబుదారీతనాన్ని, ఆడిట్ వ్యవస్థలను బలోపేతం చేయాల్సి ఉంది.

దీనికి మార్గదర్శక సహకారం కావాలి. అది బ్లాక్ లేదా గ్రామస్థాయి వరకు విస్తరించిన జాతీయ పేదరిక నిర్మూలన కార్యకర్తల సమూహం ద్వారా కావచ్చు. విస్తృత పేదరిక నిర్మూలన కార్యాచరణలోని వివిధ అంశాలపై పని చేయడానికి ఒకో గ్రామానికి 10–15 మంది వరకు; బ్లాక్‌కు 20–30 మంది వరకు; జిల్లాకు 30–40 మంది వరకు; రాష్ట్రానికి 50–100 మంది వరకు అవసరం ఏర్పడవచ్చు ఇదీ మన లక్ష్యం.

**జి. మురళీధర్** ✷




**డిసెంబర్ 10,**
**ప్రపంచ మానవహక్కుల దినోత్సవం**

## పోలీస్ ఆఫీసర్‌ని కావాలి...

**మీ గురించి మరియు మీ కుటుంబం వివరాలు తెలపండి?**



నాపేరు బి.వినోద్ కుమార్, వయస్సు 24 సంllరాలు. మా స్వగ్రామం ఉట్కూర్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నేను బి.ఎ, బి.ఎడ్ చదివాను. నేను మా తల్లిదండ్రులు మరియు తమ్మునితో కలిసి నివసిస్తున్నాను. మా తమ్ముడు 10వ తరగతి వరకు చదువుకున్నాడు.

**మీరేమి పనిచేస్తున్నారు?**

నేను మా గ్రామంలో మా తల్లిదండ్రులతో కలిసి హోటల్ నిర్వహిస్తున్నాను. మా హోటల్ గత 40 సంllరాలుగా వినియోగదారులకు సేవలను అందిస్తుంది. ఇది ఉదయం 6గంll ల నుండి రాత్రి 12గంll ల వరకు పనిచేస్తుంది. మా హోటల్ ప్రధాన రహదారికి ప్రక్కన ఉండి, స్నాక్స్, టీ, టిఫిన్, కాఫీ అమ్ముతుంటాము. మా కుటుంబ సభ్యులందరం హోటల్ వ్యాపారంను ఆధారంగా చేసుకొని జీవిస్తున్నాము. తద్వారా రోజుకు రూ.500ల వరకు సంపాదిస్తున్నాము. మా గ్రామంలో మిగత హోటల్స్ ఉండటంతో పోటాపోటీగా నడుస్తున్నాయి. అందువల్ల మా హోటల్‌ను అభివృద్ధి చేయాలనుకుంటున్నాను. కానీ మాకు ఇతరత్ర ఎలాంటి ఆస్థులు లేవు. అదేవిధంగా నేను హోటల్ పనులలో మా తల్లిదండ్రులకు సహాయ పడుతున్నాను. నేను ప్రస్తుతం టెట్ మరియు డి.ఎస్సీ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాను. మా గ్రామంలో ఒక యువజన సంఘంలో సభ్యునిగా ఉంటూ సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నాను. ముఖ్యంగా ఉచితంగా విద్యను పేదపిల్లలకు అందించడం. విద్యార్థులు మరియు యువకులలో దాగి ఉన్న నైపుణ్యాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వెలికితీయడం వంటివి చేస్తున్నాము.

**మీ పనికి సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలేమి?**

మా హోటల్‌కు వచ్చే వినియోగదారులలో కొందరు మా సేవలను వినియోగించుకొని డబ్బులను ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నాము. అట్టి వినియోగదారులను డబ్బులకోసం మేము డిమాండ్ చేయలేము. ఎందుకంటే మా గిరాకీ/వినియోగదారులను కోల్పోవలసి వస్తుంది. వారు డబ్బులను ఇచ్చినప్పుడు తీసుకొని హోటల్‌ను నిర్వహించడం సమస్యగా ఉంది. మరియు ఇతర హోటల్‌తో పోటీ ఉండటంతో మా హోటల్‌ను అభివృద్ధి చేయాలనుకుంటున్నాను. అందుకుగాను బి.సి.కార్పోరేషన్ నుండి రూ.2-3లక్షల పొందేందుకు 2012 సంllరం నుండి నేటి వరకు దరఖాస్తు చేస్తూనేవున్నాను. అదేవిధంగా ఇట్టి రుణాలను పొందేందుకు ఎం.పి.డి.ఓ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా బి.సి. కార్పోరేషన్ జిల్లా ప్రధాన కేంద్ర కార్యాలయంనకు చేరలేదు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఉంది. కావున దయచేసి మా హోటల్ అభివృద్ధికై రుణంను మంజూరు చేయగలరని కోరుతున్నాను.

**మీకు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి చేకూరిందా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను పోలీస్ ఆఫీసర్ కావాలన్నదే నా ఆశయం. ✷



## భవిష్యత్ ప్రణాళికలేమి లేవు...

**మీ గురించి చెప్పండి?**

నా పేరు దర్గమ్మ, భర్తపేరు లింగయ్య, వయస్సు 80 సంllరాలు. నేను నిరక్షరాసురాలిని. నాకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. నేను బి.సి. వర్గానికి చెందినదానిని. నాభర్త 15 సంllరాల క్రితం చనిపోయాడు. నా పిల్లలందరు వివాహాలు చేసుకొని వారి జీవితాలలో స్థిరపడినారు. నా స్వస్థలం మరిపెడ గ్రామం మరియు మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

**మీరు ఏం పనిచేస్తారు?**

గతంలో నేను దినసరివేతన కూలీగా, వ్యవసాయ కూలీగా పనిచేశాను. ప్రస్తుతం వృద్ధాప్యం కారణంగా అంతగా పనిచేయడం లేదు. నేను మా పిల్లల మీద ఆధారపడి జీవిస్తున్నాను. ముఖ్యంగా మా కోడళ్ళు నన్ను హింసించటం, దుర్భాషలాడటంతో అనారోగ్యానికి గురికావటంతో, అప్పుడు నా కూతురింటికి వెళ్ళి, అక్కడ కొన్నిరోజుల ఉండి, తిరిగి చిన్నకొడుకు ఇంటికి వచ్చాను. ప్రస్తుతం నా చిన్నకొడుకు నన్ను ప్రత్యేకంగా ఒక గదిలో ఉంచాడు.

నా అనారోగ్య సమస్యల కారణంగా నన్ను ఎవరు చేరదీయకపోవటం మరియు ఆర్థికంగా చేయూత నివ్వకపోవటం వల్ల నాకున్నటువంటి భూమిని కొద్ది భాగం అమ్మటం జరిగింది. మిగతా 30 గుంటల భూమిని నా పెద్దకొడుకు పేరు మార్పిడి చేయించమని కోరుతున్నాడు. ప్రస్తుతం నాకు ఉన్నటువంటి 30 గుంటల భూమి నాకు భద్రతను, జీవనోపాధిని కల్పిస్తూ ఉంది.

**మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?**

నాకు వయస్సు మీద పడటంతో నన్ను పట్టించుకొనేవారు లేరు. అందువల్ల నా పిల్లలు వేరుగా ఉంచారు. ముఖ్యంగా వారు అపరిశుభ్రతతో కూడిన ఆహారం, కనీస నివాస వసతిని సరిగా కల్పించటం లేదు. ఈ పరిస్థితుల్లో వంట, బట్టలు ఉతకటంను స్వయంగా చేసుకుంటున్నాను. నాకు వస్తున్న వృద్ధాప్య పింఛన్‌ను నా ఆరోగ్య ఖర్చులకు, ఇతరత్ర ఖర్చులకు ఉపయోగించుకుంటున్నాను.

ముఖ్యంగా నేను బి.పి మరియు షుగర్ సంబంధిత వ్యాధులతో చాలాకాలంగా బాధపడుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రి నుండి మరియు ప్రైవేట్ ఆర్.ఎం.పి డాక్టర్ నుండి వైద్య చికిత్సను పొందుతున్నాను. గతంలో నేను మా ఊర్లో ఉన్న ఒక SHGలో సభ్యురాలిగా ఉండేదానిని. కానీ, వృద్ధాప్యం కారణంగా నన్ను SHG నుండి తొలగించారు.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

ప్రభుత్వం నుండి నేను ఆసరా వృద్ధాప్య పింఛను కింద రూ.1000లు పొందుతున్నాను. వీటితోపాటు రేషన్ కార్డు, ఆధార్‌కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

నాకు భవిష్యత్ ప్రణాళికలంటూ ఏమి లేవు. ✷

## కమ్యూనిటీ లీడర్ సంభాషణ

### పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడాలి...

**మీ గురించి చెప్పండి?**



నాపేరు బయ్యా నిర్మల, వయస్సు 39 సం॥రాలు. నా స్వస్థలం మరిపెడ గ్రామం మరియు మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నేను 5వ తరగతి వరకు చదువుకున్నాను. నేను, నాభర్త, పిల్లలతో కలిసి నివసిస్తున్నాను. నా కూతురు ఎం.బి.ఎ, మరియు కొడుకు బి.టెక్, మా ఊరికి దగ్గరలోని కాలేజీలో చదువుతున్నారు.

నాభర్త దినసరివేతన కూలీగా పనిచేస్తూ మా కుటుంబానికి అండగా ఉంటున్నాడు.

**మీరు ఏం పనిచేస్తారు?**

నేను 2010 సం॥రాల నుండి మరిపెడ మండల మహిళా సమాఖ్యకు (MMS) కోశాధికారిగా పనిచేస్తున్నాను. MMSకు సంబంధించి పనిలేనప్పుడు నేను దినసరి వేతన కూలీగా పనిచేస్తాను. రోజుకు రూ.150-200ల వరకు సంపాదిస్తాను. ముఖ్యంగా వ్యవసాయ సీజన్ కాలంలో ఈ పనులు ఎక్కువగా దొరుకుతాయి. మిగతా కాలంలో ఉపాధి హామీ పనులు చేస్తుంటాను. మిగతా సమయంలో MMS, గ్రామైక్య సంఘం (VO), SHGల అభివృద్ధికి కృషిచేస్తాను. నేను 1999లో SHGలో సభ్యురాలిగా చేరి, 2006 సం॥నాటికి VO అధ్యక్షురాలిగా, ఆ తరువాత MMSకు ఉపాధ్యక్షురాలిగా పనిచేశాను.

**మీ బాధ్యతలు చెప్పండి?**

నా బాధ్యతలు: నేను MMSకు సంబంధించిన చాలా బాధ్యతలను నిర్వహిస్తున్నాను. ముఖ్యంగా రుణాలు, జరిమానాలు, వాయిదా రుణాలు మరియు బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఆదాయ వ్యయాలకు తగిన రశీదులను అకౌంటెంట్ ద్వారా ఇప్పించటం, సర్వసభ్య సమావేశంలో పాల్గొనటం, SHG సభ్యులందరకు బ్యాంకులింకేజీలు, బీమా పథకాలు వర్తించేలా చూస్తుంటాను.

SHG, VO, MMSలకు సంబంధించి సమస్యలపై అవగాహన ఉండటం, మరియు క్షేత్రస్థాయిలో తరుచుగా సమావేశాలలో పాల్గొనటం, SHG సభ్యుల కున్నటువంటి ఆర్థికవనరుల కారణంగా రూ.30-100ల వరకు ప్రతినెల పొదుపు చేస్తున్నారు. తద్వారా వారు రూ.15,000ల వరకు రుణాలను పొందటం, సక్రమంగా తిరిగి చెల్లించడంతో రూ.5 లక్షల వరకు రుణాలను పొందారు. అదేవిధంగా MMS-IKP ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రూ.6 లక్షల వరకు లాభాలను గడించింది.

**మీరు ఏమైనా శిక్షణలు తీసుకున్నారా?**

నేను VOల నాయకత్వం, సభ్యుల నిర్వహణ, ఆర్థిక పరమైన లావాదేవీల నిర్వహణ, బుక్‌కీపింగ్, SHG సంఘాల అభివృద్ధికి సంబంధించి హన్మకొండ లోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో శిక్షణ తీసుకున్నాను.

**మీరు ఏమైనా సమస్యలను ఎదుర్కొంటున్నారా?**

బ్యాంకు రుణాలను తిరిగి చెల్లింపులో చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాను. ముఖ్యంగా SHG, VO సభ్యులు సహకరించటం లేదు.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఉపాధిహామీ కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నా పిల్లలకు మంచి విద్యను కల్పించి, వారి జీవితాలలో స్థిరపడాలనుకుంటున్నాను. ✷

## కమ్యూనిటీ వర్కర్ సంభాషణ

### మా పనిని గుర్తించాలి...

**మీ గురించి చెప్పండి?**



నా పేరు బొమ్మగాని రజిత, వయస్సు 25 సం॥రాలు. మా స్వగ్రామం మరిపెడ, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నేను బి.కాం చదివాను. ప్రస్తుతం నేను, నాభర్త మరియు కొడుకుతో కలిసి నివసిస్తున్నాను. నాభర్త మాగ్రామంలోనే ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.

**మీరు ఏమి పనిచేస్తున్నారు? ఈ ఉద్యోగం ఎలా పొందారు?**

నేను 2008 సం॥రాల నుండి మరిపెడ మండల సమాఖ్య(MMS)లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాను. మా గ్రామం మరిపెడకు దగ్గరలో ఉండటంతో ఉద్యోగ నిమిత్తం రోజు ప్రయాణం చేస్తుంటాను. మా అత్తగారి స్వగ్రామం సుబ్లేదు, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా. నేను ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు MMSలో పార్ట్‌టైం కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఉందని తెలియడంతో నేను ఆ ఉద్యోగంలో చేరి, ఉన్నత చదువులు పూర్తి చేశాను. తద్వారా నేను పూర్తిస్థాయిగా ఉద్యోగిగా చేరి నెలకు రూ.6500లు సంపాదిస్తున్నాను.

**మీ ఉద్యోగ నేపథ్యం చెప్పండి?**

నా విధి నిర్వహణలో భాగంగా MMS సమావేశంలో పాల్గొని సమావేశ తీర్మానాలను మినట్స్ బుక్‌లో పొందుపరచటం, వివిధ రకాలైన క్యాష్‌బుక్, జనరల్ లెడ్జర్, లోన్ లెడ్జర్, డిమాండ్ కలెక్షన్ బుక్, ట్రావెలింగ్ అలవెన్స్, డెయిలీ అలవెన్స్, అస్సెట్ మరియు స్టాక్ రిజిష్టర్‌లను ఎప్పటికప్పుడు నమోదు చేస్తాను. నేను MMS సంబంధించి10 రకాల అకౌంట్లను/ఖాతాలను నిర్వహిస్తున్నాను. ముఖ్యంగా సామాజిక పెట్టుబడి నిధి (CIF), స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (SGSY), అభయహస్తం, సేంద్రీయ ఎరువుల నిర్వహణ కమిటీ (NPM), మండల సమాఖ్య ఆఫీస్ బేరర్‌కు సంబంధించిన ఖాతాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా సరిచూసి, నమోదు చేస్తుంటాను. ఇట్టి ఖాతాలను స్థానిక జిల్లా ఆడిటర్స్, ఇతర జిల్లాల ఆడిటర్స్ మరియు సెర్ప్ ఆడిటర్స్ ఆడిటింగ్ ద్వారా మా పనితీరును పర్యవేక్షణ చేస్తుంటారు.

మా MMS తెలంగాణా రాష్ట్ర గ్రామీణ వికాస్ బ్యాంక్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరిపెడతో బ్యాంక్ లింకేజిని కలిగివుంది.

**మీ ఉద్యోగానికి సంబంధించిన ఏమైనా శిక్షణలు తీసుకున్నారా?**

అవును. నేను 30 రోజులు కంప్యూటర్ ఆపరేటర్‌కు సంబంధించి హసన్‌పర్తిలో శిక్షణ పొందాను. ఆ తరువాత MMS అకౌంటెంట్‌కు సంబంధించి 30 రోజులు ధర్మసాగర్‌లో శిక్షణ పొందాను. ఈ శిక్షణలు మాకు ఎంతగానో ఉపయోగపడినాయి.

**మీరేమైన సమస్యలను ఎదుర్కొంటున్నారా?**

మా పనికి సంబంధించి బాధ్యతలు పెరుగుతున్నాయి కానీ, మా పనుల్ని పై అధికారులు గుర్తించడంలేదు. ఎప్పుడైతే కొత్త సాఫ్ట్‌వేర్‌లను ప్రవేశపెడుతున్నారో మేము నేర్చుకోవడానికి, ఇన్‌స్టాల్ చేయడానికి సమస్యగా ఉంది.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్ కార్డు, ఆధార్‌కార్డులను పొందాను.

**భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను ఉద్యోగంలో ఉన్నతస్థాయిని చేరాలనుకుంటున్నాను. అలాగే ప్రభుత్వం మా పనిని గుర్తించాలి. ✷

# అమలుచేయడం చాలా కష్టం...

**మీ గురించి చెప్పండి?**



నాపేరు కోన తంబి, వయస్సు 35 సం॥రాలు. మా స్వగ్రామం దుగ్గిరాల, ఏలూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. నేను పీజీలో MSWను మరియు బి.ఎడ్ చదివాను. అంతేగాకుండా నల్సార్ యూనివర్సిటీ నుండి ఆల్టర్‌నేటివ్ ఫ్యామిలీ డిస్‌ప్యూట్ రిసల్యూషన్‌కు సంబంధించి డిప్లొమా చేశాను. మా కుటుంబంలో నేను, నాభార్య మరియు ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నాను. మేము మహబూబ్‌నగర్‌లో నివాసముంటున్నాము. నాభార్య రాష్ట్ర విద్యుత్ శాఖలో సహాయక ఇంజనీర్‌గా మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేస్తుంది. నేను వారాంతపు సెలవుల్లో మహబూబ్‌నగర్‌కు వెళ్ళి వస్తుంటాను. నా తల్లిదండ్రులు మా సొంత గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. నాకు తమ్ముడు, సోదరి ఉన్నారు.

**ప్రస్తుతం మీరు ఎక్కడ పనిచేస్తున్నారు? అభివృద్ధి రంగంలోకి మీరు ఎలా వచ్చారు?**

నేను 2013 సం॥రం నుండి హెల్పేజ్ ఇండియాలో సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (SPO)గా రాంచంద్రాపురం మండలం, మెదక్ జిల్లాలో పనిచేస్తున్నాను. నేను 2001లో గుజరాత్ కచ్ వికాస్ ట్రస్ట్‌లో వాలంటీర్‌గా పనిచేశాను. ఈ కార్యక్రమంను కారిటాస్ ఇండియా సమన్వయంతో పనిచేశాను. ఈ ట్రస్ట్ ద్వారా గుజరాత్‌లోని భూకంప విపత్తు జరిగిన ప్రదేశాలలో పునరావాస కార్యక్రమాలను చేపట్టాను. ఆ తరువాత 2002లో క్రిస్టియన్ మిషనరీ ఆధ్వర్యంలో నడిచిన ముంబాయి లెప్రసీ రిహాబిలిటేషన్ సెంటర్‌లో మేనేజర్‌గా కుష్టురోగులకు పునరావాసంను కల్పించటం, ఆ మిషనరీకి సంబంధించిన 25 ఎకరాల భూమిలో కుష్టురోగులకు ఆవాసం కల్పించి సుస్థిర వ్యవసాయం చేపట్టాను. ఆ తరువాత 2004లో ఆంధ్రప్రదేశ్ సోషల్ సర్వీస్ ఫోరంలో ప్రాంతీయ సంచాలకులుగా రీజనల్ డైరెక్టర్‌గా పనిచేశాను. ఇది ఏలూరు కేంద్రంగా కమ్యూనిటీ ఆధారిత విపత్తు సంసిద్ధత ప్రాజెక్టులో పనిచేశాను. విధి నిర్వహణలో భాగంగా విపత్తుకు గురైన ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం, మందులు, వైద్యం, పునరావాసం కల్పించటం జరిగింది. ఈ ఫోరం ముఖ్యంగా కోస్తా తీరప్రాంత జిల్లాలైన నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణలలో పనిచేస్తుంది. అదేవిధంగా జాతీయ విపత్తు నిర్వహణ దళం (NDRF) దళాల సమన్వయంతో కూడా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో పనిచేశాము. ముఖ్యంగా తీరప్రాంతాలలోని 200 గ్రామాలలో పునరావాస కార్యక్రమాలను చేపట్టింది. 2008 నుండి 2013 వరకు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్‌కు ప్రాజెక్టు సపోర్ట్ ఆఫీసర్‌గా కారిటాస్ ఇండియాలో పనిచేశాను.

**మీ పని నేపథ్యం గూర్చి చెప్పండి?**

నేను SPOగా వృద్ధులకు సేవలు అందించేందుకు మొబైల్ మెడికల్ యూనిట్ (MMU) నిర్వహిస్తున్నాను. ఈ MMU వృద్ధులకు వైద్య సేవలను నామమాత్రపు ఛార్జీలలో అందిస్తుంది. ఈ MMUకు ఏషియన్ పెయింట్స్ కంపెనీవారు స్పాన్సర్‌గా ఉన్నారు. ముఖ్యంగా MMU సర్వీస్‌లను ముఖ్యంగా రంగారెడ్డి, మెదక్ జిల్లాలోని 6 మండలాల్లో వివిధ గ్రామాలలోని నిర్ణీత రోజులలో వృద్ధులకు వైద్య సదుపాయంను కల్పిస్తున్నాము. ఇది పేద వృద్ధులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేగాకుండా వృద్ధులకు కౌన్సిలింగ్‌ను నిర్వహించి వారికి మానసిక ప్రశాంతత, జీవితం పట్ల భద్రత భావంను ఏర్పరచటం, మరియు వృద్ధుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయటం, ఇంటింటికి వెళ్ళి వైద్య సదుపాయాలను అందించటం, గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించటం, ముఖ్యంగా వృద్ధులకు కంటి ఆపరేషన్లు చేయించటం, వివిధ కుటుంబాలలో వృద్ధులపట్ల జరిగే తగాదాలను, హింసలను అరికట్టడం, వృద్ధుల హక్కులు, రాయితీలకు సంబంధించి వారికి అవగాహన, న్యాయం చేకూర్చేలా కృషిచేయడం జరుగుతుంది.

ఈ MMUలో సుశిక్షుతులైన సిబ్బంది (డాక్టర్, ఫార్మసిస్ట్, వాహన డ్రైవర్) పేద వృద్ధులకు 23 రకాల సేవలను అందిస్తున్నారు. గత 10 సం॥రాలుగా ఈ MMU ద్వారా సుమారు 2000–2500 వృద్ధులు సేవలు పొందారు.

దీని ద్వారా నేటికి 200 కంటి ఆపరేషన్లు, 26 చక్రాల కుర్చీలు, 290 వాకింగ్ స్టిక్స్/ఊతకర్రలు, 108 వినికిడి యంత్రాలు, 52 వాకర్లు, 3 చేతి కర్రలు వృద్ధులకు అందించాము. అదేవిధంగా 4 వైద్యశిబిరాలు, 3 వినోదపూరిత కార్యక్రమాలు చేపట్టాము. ఇక్కడ వృద్ధులకు ఈ సౌకర్యాలను వినియోగించుకోవడంలో మంచి స్పందన వస్తుండటంతో మేము మరిన్ని కార్యక్రమాలను చేయాలనుకుంటున్నాము.

**మీ ఉద్యోగ నిర్వహణలో పాల్గొన్న శిక్షణలను గూర్చి చెప్పండి?**

నేను చాలా రకాలైన శిక్షణలను పొందాను. ముఖ్యంగా కమ్యూనిటీ ఆధారిత విపత్తు సంసిద్ధత, అత్యవసర సహాయ మరియు పునరావాస ప్రాజెక్టుకు సంబంధించి 2005లో పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ కొలాబరేటివ్ ఫర్ డెవలప్‌మెంట్, ఇంటర్ స్టేట్ ట్రైనర్స్ ఆఫ్ ది ట్రైనింగ్, కమ్యూనిటీ ఆధారిత విపత్తు సంసిద్ధత ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై శిక్షణను అసోసియేషన్ ఫర్ స్టిమ్యులేటింగ్ టు నౌ, కార్డ్ ఎయిడ్ రిసోర్స్ పర్సన్‌గా 2011లో బెంగుళూర్‌లో కారిటాస్ ఇండియా చేత నిర్వహించిన డెవలప్‌మెంట్ డైనమిక్ కోర్స్, 2008 నుండి 2011లో 3 దశలలో న్యూఢిల్లీలో అసోసియేషన్ ఫర్ స్టిమ్యులేషన్ టు నౌ నిర్వహించిన ఫలిత ఆధారిత నిర్వహణకు సంబంధించి శిక్షణను తీసుకున్నాను. అదేవిధంగా 2015లో హైద్రాబాద్‌లో హెన్రీమార్టిన్ ఇనిస్టిట్యూట్‌లో అక్షర సంస్థ వారిచేత పేదరిక నిర్మూలన, కమ్యునిటైజేషన్ మరియు జీవనోపాధులకు సంబంధించి 10 రోజుల శిక్షణను పొందాను.

**మీ పనిలో భాగంగా ఏమైన సమస్యలను ఎదుర్కొన్నారా?**

నేను AP ఫోరంలో పనిచేసేటప్పుడు ప్రాజెక్టు కార్యక్రమాల నిర్వహణకు గాను బడ్జెట్ కేటాయింపులు జరపకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను అమలుచేసేటప్పుడు ఇబ్బందిగా ఉండేది.

**మీ ప్రాజెక్టు నుండి ఏమైనా గుర్తింపు పొందారా?**

నేను జాతీయ విపత్తు నిర్వహణ దళం వారిచేత అవార్డును, ప్రశంసా పత్రంను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నా ఉద్యోగ కెరీర్‌లో ఉన్నత స్థానాన్ని పొందాలనుకుంటున్నాను. ✸

**ఫోకస్**

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు

**సెప్టెంబర్ 25, 2015న ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి శిఖరాగ్ర సదస్సు రోజున ప్రపంచ దేశాల నేతలు సుస్థిర అభివృద్ధి అజెండా-2030ను ఆమోదించారు. దీనిలో 2030 నాటికల్లా పేదరికాన్ని అంతమొందించడంచడం; అసమానతలను, అన్యాయాన్ని రూపుమాపడం, వాతావరణ మార్పు సమస్యలను పరిష్కరించడం తదితర 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDG) పెట్టుకున్నారు. ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలనే అంతర్జాతీయ లక్ష్యాలుగా పేర్కొన్నారు. 2015 నాటికి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఎనిమిది పేదరిక నిర్మూలన మిలీనియం అభివృద్ధి లక్ష్యాల (MDG) ఆధారంగా వీటిని రూపొందించారు.ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల'ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించింది.**



సెప్టెంబర్ 25, 2015న ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి శిఖరాగ్ర సదస్సు రోజున ప్రపంచ దేశాల నేతలు సుస్థిర అభివృద్ధి అజెండా-2030ను ఆమోదించారు. దీనిలో 2030 సం॥రం నాటికల్లా పేదరికాన్ని అంతమొందించడం; అసమానతలను, అన్యాయాన్ని రూపుమాపడం, వాతావరణ మార్పు సమస్యలను పరిష్కరించడం తదితర 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDGs) పెట్టుకున్నారు. ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలనే అంతర్జాతీయ లక్ష్యాలుగా పేర్కొన్నారు. 2015 సం॥రం నాటికి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఎనిమిది పేదరిక నిర్మూలన మిలీనియం అభివృద్ధి లక్ష్యాల (MDGs) ఆధారంగా వీటిని రూపొందించారు.

2000 సం॥రంలో ఆమోదించిన మిలీనియం అభివృద్ధి లక్ష్యాలు ప్రధానంగా పేదరికాన్ని తగ్గించడం, ఆకలి, వ్యాధులు, లైంగిక వివక్ష, పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం లాంటి అనేక అంశాలపై దృష్టి పెట్టాయి. MDGల విషయంలో చాలా పురోగతే సాధించామని చెప్పవచ్చు. అయితే, ఈ విజయాలన్నిటినీ పక్కనబెడితే, పేదరికం అనే శాపం మాత్రం తొలగిపోలేదు. లక్ష్యాలు, గమ్యాలు MDGల విలువను తగ్గించినప్పటికీ MDGలు ఒక ఉమ్మడి అజెండా సాధ్యమే అని నిరూపించాయి. ఈ సరికొత్త SDGలు మరియు సుస్థిర అజెండా MDGలను మించి పోతాయి. ఇవి పేదరికం యొక్క మూలాల్లోకి వెళ్లి, ప్రజలందరి అభివృద్ధి యొక్క అవసరాన్ని తెలియజేస్తాయి. SDGలు MDG లక్ష్యాలను పూర్తి చేసి, ఈ క్రమంలో ఎవరూ వెనకబడి పోకుండా జాగ్రత్త వహిస్తాయి.

**SDGల అవసరం:** 2030 సం॥రం నాటికి ఈ ప్రపంచాన్ని మార్చడానికి SDGలు సరికొత్త సార్వత్రిక లక్ష్యాలుగా, సూచికలుగా పని చేస్తాయి. ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలు వచ్చే 15 ఏళ్లలో తమ అజెండాలు, రాజకీయ విధివిధానాలను రూపొందించుకునేలా చేస్తాయి. ఈ క్రింది అంశాలపై దృష్టి సారించిన 8 MDGలనుంచి SDGల అవసరం ఏర్పడింది: పేదరికం, ఆకలి నిర్మూలన; సార్వత్రిక విద్యా సాధన; లైంగిక వివక్ష నిర్మూలన; మాతృత్వ, శిశు మరణాల తగ్గింపు; ఎయిడ్స్, మలేరియా, ఇతర వ్యాధులపై పోరు; పర్యావరణ సుస్థిర సాధన; అంతర్జాతీయ భాగస్వామ్య అభివృద్ధి. అయితే పేదరికం యొక్క మూలకారణాలను గుర్తించడంలో ఇది విఫలమైంది. లైంగిక వివక్ష, సార్వజనిక అభివృద్ధి విషయాన్ని మాత్రం ఇది పట్టించుకోలేదు. ఈ లక్ష్యాలు మానవ హక్కులపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఆర్థికాభివృద్ధి గురించి ప్రత్యేకంగా పేర్కొనలేదు. సిద్ధాంతం ప్రకారం MDGలు అన్ని దేశాలకు వర్తించినప్పటికీ, వాస్తవానికి వస్తే, ధనిక దేశాల నుంచి ఆర్థిక సహాయం పొందిన పేద దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. అదే విధంగా, ప్రతి దేశం SDGలను సాధించే దిశగా పని చేయాలని నిర్ణయించడం జరిగింది. MDGల తుదిగడువు సమీపిస్తున్నప్పటికీ, ఇంకా సుమారు 1 బిలియన్ మంది ప్రజలు రోజుకు 1.25 డాలర్లకన్నా తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. పేదరికంపై ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం ప్రపంచంలో ఇంకా 800 మిలియన్లకన్నా ఎక్కువ మంది ప్రజలు తినడానికి సరైన తిండి లేకుండా జీవిస్తున్నారు. మహిళలు ఇంకా తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నరు. అనేక లక్షల మంది మహిళలు ప్రసూతి సందర్భంగా మరణిస్తూనే ఉన్నారు.

మనం ఈ లక్ష్యాలను ఎలా అర్థం చేసుకోవాలి? వాటి అవసరం ఇప్పుడు ఏమిటి? ప్రస్తుతం ఈ ప్రపంచంలో అన్ని రకాల పేదరికాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఆకలిని నిర్మూలించి, అందరికీ ఆహార భద్రత కల్పించాలి. పోషకాహారాన్ని, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి. సుస్థిర



నీటి నిర్వాహణ చేపట్టాలి. ప్రజలందరికీ పారిశుద్ధ్యం అందుబాటులోకి వచ్చేలా చేయాలి. చవకైన, ఆధారపడదగిన, సుస్థిరమైన, ఆధునిక విద్యుత్ సరఫరా అందరికీ అందుబాటులోకి తేవాలి. సమ్మిళిత, సుస్థిర ఆర్థిక అభివృద్ధి, పూర్తిస్థాయి ఉత్పాదకతా ఉపాధి, పటిష్టమైన మౌళిక సదుపాయాలు, సమ్మిళిత, సుస్థిర పారిశ్రామిక విధానాలను, నూతన ఆవిష్కారాలను ప్రోత్సహించాలి. సభ్యదేశాల మధ్య అసమానతలు నిర్మూలించాలి. నగరాలు, మానవ ఆవాసాలు సురక్షితంగా, సమ్మిళితంగా, భద్రంగా, సుస్థిరంగా ఉండేలా రూపొందించాలి. వాతావరణ మార్పులు, వాటి ప్రభావాలను తగ్గించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలి. సముద్రాలు, మహాసముద్రాలు, సముద్ర వనరుల పరిరక్షణ, వాటి సుస్థిర వినియోగం, అందరికీ న్యాయం లభించేలా చేయడం; సమర్థమైన, బాధ్యతాయుతమైన, సమ్మిళిత సంస్థలను అన్ని స్థాయిల్లో నిర్మించడం; సుస్థిర అభివృద్ధిని అమలు చేసే సంస్థల ఏర్పాటు, అంతర్జాతీయ భాగస్వామ్య పునర్నిర్మాణం చేపట్టాలి. 2000 సం॥రంలో ఆమోదించిన MDGల ఆధారంగా పై అజెండాను రూపొందించారు. 2015 సం॥రం నాటికి వీటిని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అయితే 2015 సం॥రం ముగుస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. 'మనకు సరికొత్త లక్ష్యాల అవసరం ఉందా?' అన్న దిశగా చర్చలు జరగాలి.

SDGల డాక్యుమెంట్‌ను చాలా మంది ఒక రాజకీయ పత్రంగా భావించడం జరిగింది. 169 సూచికలు కలిగిన 17 లక్ష్యాలను పర్యవేక్షించడం, వాటిపై ప్రభుత్వాలను జవాబుదారీగా చేయాలని భావించడాన్ని ఒక క్లిష్టమైన చర్యగా భావించడం వల్ల దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు దాతలుగా తమవంతు పాత్రను పోషిస్తూ, అధికార అభివృద్ధి సహకారం(ODA)లు, ఇతర రూపాల ఆర్థిక వ్యవస్థ సంస్కరణలపై తామిచ్చిన మాటలను నిలబెట్టుకునేందుకు అభివృద్ధి చెందిన దేశాలతో చర్చలు జరుపుతున్న నేపథ్యంలో మొట్టమొదటిసారిగా, ఆర్థికాభివృద్ధి విషయంలో వాటివాటి స్థానాలకు సంబంధం లేకుండా అన్ని దేశాలూ ఒకే రకమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగింది.

SDGలను ఎలా రూపొందిస్తారు? MDGల మాదిరి కాకుండా, వేరే పద్ధతిలో SDGలను ఎంపిక చేసుకున్నారు. SDGలలో వేటిని చేర్చాలి అన్న విషయంపై అభిప్రాయ సేకరణకు ఐక్యరాజ్యసమితి అతి పెద్ద సంప్రదింపులను చేపట్టింది. మనకు తెలిసినట్లుగా 2015 సం॥రం అనంతర లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి 2012లో నిర్వహించిన రియో+20 శిఖరాగ్ర సమావేశం నుంచి వచ్చిన ఫలితాలే ముఖ్యకారణం. దీని ప్రకారం ఒక ఓపెన్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఒక ముసాయిదా అజెండాను రూపొందించడం తప్పనిసరి. 70 దేశాల ప్రతినిధులు కలిగిన ఈ ఓపెన్ వర్కింగ్ గ్రూప్ 2013 మార్చిలో తన మొదటి సమావేశాన్ని నిర్వహించి ఒక తుది ముసాయిదాను ప్రచురించింది. జులై, 2014 స॥రంలో 17 సూచనలు చేసింది.

గత ఏడాది సెప్టెంబర్‌లో దానిని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి సమర్పించారు. ఆ తర్వాత సభ్యదేశాల మధ్య చర్చలు ప్రారంభమయ్యాయి. ఆగస్టు, 2015 సం॥రంలో తుది లక్ష్యాలు, ప్రవేశిక, డిక్లరేషన్‌ను ప్రకటించడం జరిగింది. అదే సమయంలో ఐక్యరాజ్య సమితి 'ప్రపంచ చర్చలు' క్రమాన్ని ప్రారంభించింది. దీనిలో 11 ప్రాతిపదికా పూర్వక, 83 జాతీయస్థాయి సంప్రదింపులు, ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించడం జరిగింది. అంతే కాకుండా ఐక్యరాజ్యసమితి ఆన్‌లైన్‌లో 'మై వరల్డ్ సర్వే'ను నిర్వహించింది. దీనిలో లక్ష్యాలలో చేర్చాల్సిన అంశాల ప్రాధాన్యతా క్రమాలను నిర్ణయించమని ప్రజలను కోరింది. ఈ ఫలితాలను వర్కింగ్ గ్రూప్ చర్చలలో చేర్చడం జరిగింది. అన్ని సభ్యదేశాల మధ్య 17 లక్ష్యాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ, కొన్ని ప్రభుత్వాలు మాత్రం ఈ లక్ష్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ 17 లక్ష్యాలు కలిగిన



అజెండా అమలు చేయడం చాలా కష్టమని అవి భావించాయి. వాటిని కుదించాలని కోరాయి. అయితే ఇతర దేశాలు మాత్రం లక్ష్యాలను కుదించడం మహిళా సాధికారత, సుపరిపాలన, శాంతిభద్రతలులాంటి కొన్ని ముఖ్యమైన అంశాలను పక్కన పెట్టడమే అని భావించాయి. 2012 నుంచి 2015 సం॥రం వరకు కొనసాగిన ఈ చర్చల్లో 193 సభ్యదేశాలు, ఐరాస ప్రతినిధులు పాల్గొన్నారు. 'మన ప్రపంచంలో పరివర్తనం- సుస్థిర అభివృద్ధి అజెండా - 2030' అన్న కొత్త డాక్యుమెంట్‌పై ఏకాభిప్రాయానికి రావడం జరిగింది. అజెండాలో 17 లక్ష్యాలు, 169 పనులను పెట్టుకోవడం జరిగింది. వచ్చే పదిహేనేళ్లలో వీటిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

SDG లక్ష్యాలు:

* అంతటా, అన్ని రకాల పేదరికాన్ని నిర్మూలించడం

* ఆకలిని నిర్మూలించి, ఆహార భద్రతను సాధించి, పోషకాహార స్థితిని మెరుగుపరచడం. సుస్థిర వ్యవసాయానికి ప్రోత్సాహం

* ఆరోగ్యకరమైన జీవితం గడిపేలా, అన్ని వయస్సుల వారూ ఆరోగ్యంగా ఉండడాన్ని ప్రోత్సహించడం

* అందరికీ సమ్మిళిత, నాణ్యమైన విద్య. అందరికీ జీవితపర్యంత అవకాశాలు

* లైంగిక సమానత్వ సాధన. మహిళలు, బాలికలకు సాధికారత

* అందరికీ అందుబాటులో నీరు. నీటి సుస్థిర నిర్వహణ. అందరికీ పారిశుద్ధ్యం

* అందరికీ చవకైన, అందుబాటులో ఉన్న, సుస్థిరమైన, ఆధునిక విద్యుత్ సదుపాయం

* సుస్థిరమైన, సమ్మిళిత ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం, పూర్తిస్థాయి, ఉత్పాదక ఉపాధి, అందరికీ గౌరవప్రదమైన పనులు

* పటిష్టమైన మౌలిక సదుపాయాల కల్పన; సమ్మిళిత, సుస్థిరమైన పారిశ్రామికీకరణకు ప్రోత్సాహం; నూతన ఆవిష్కారాల బలోపేతం

* సభ్యదేశాలలో అసమానత్వ నిర్మూలన

* నగరాలు, అన్ని మానవ ఆవాసాలు సమ్మిళితంగా, సురక్షితంగా, సుస్థిరంగా ఉండేలా చూడడం

* సుస్థిర వినియోగం, సుస్థిర ఉత్పాదకతా విధానాలు ఉండేలా చూడాలి

* వాతావరణ మార్పులు,వాటి ప్రభావాలను తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి (UNFCCC ఫోరమ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలను గుర్తిస్తూ)

* సముద్రాలు, మహాసముద్రాలు, సముద్ర సంబంధిత వనరుల రక్షణ, సుస్థిర వినియోగం

* భౌగోళిక పర్యావరణ వ్యవస్థల రక్షణ, అడవుల సుస్థిర వినియోగం, అటవీక్షయం నిర్మూలన, రిజర్వ్ భూముల పరిరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ

* సుస్థిర అభివృద్ధి కోసం శాంతియుతమైన, సమ్మిళిత సమాజాలను ప్రోత్సహించడం; అందరికీ న్యాయం అందేలా చూడడం; అన్నిస్థాయిలలో సమర్థవంతమైన, జవాబుదారీతనం కలిగిన, సమ్మిళిత సంస్థలను నిర్మించడం.

* సుస్థిర అభివృద్ధి కోసం అమలు చేసే వ్యవస్థలను బలోపేతం చేయడం; అంతర్జాతీయ భాగస్వామ్యాలను పునర్నిర్మించడం.

SDG నిర్మాణం అంతా దేని గురించి? ప్రతిపాదిత SDGలు MDGలకు ముఖ్యమైన సవరణలను సూచిస్తాయి. ప్రతిపాదిత SDG వ్యవస్థ సుస్థిర అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ముఖ్యమైన వ్యవస్థాపరమైన అడ్డంకులను తొలగించేందుకు; అసమానత్వం, సుస్థిరం కాని వినియోగ పద్ధతులు, బలహీనమైన సంస్థాగత సామర్థ్యాలు, పర్యావరణ క్షయము మొదలైన MDG చేత నిర్లక్ష్యం చేయబడ్డ వాటిని తొలగించడానికి కృషి చేస్తుంది. SDGల స్థూల వివరణను బట్టి చూస్తే వాటి లక్ష్యాల వల్ల ప్రజలకు మొత్తంగా మానవజాతికే ఎలాంటి ఉపయోగం కలుగుతుందో తెలిసి వస్తుంది. సాధించాల్సిన మార్పు కోసం ప్రస్తుత SDG చట్రం ప్రభుత్వాలతో పాటు విస్తృతమైన సామాజిక బృందాలు అవసరమని గుర్తించదు.

మొత్తంగా, SDG లక్ష్యాలను చూసినట్లైతే - మొత్తం 169 సూచికలలో, 49(29%) లక్ష్యాలు బాగా అభివృద్ధి చెందినవిగా; 91(54%) లక్ష్యాలు మరింత స్పష్టంగా ఉండడం ద్వారా బలోపేతం చేయదగినవిగా; 29 (17%) లక్ష్యాలు వాటిపై తగిన కృషి చేయాల్సినవిగా కనిపిస్తాయి. ముఖ్యమైన ఒప్పందాలలో - విపత్తుల తగ్గింపు కోసం పోస్ట్-2015 ఫ్రేమ్‌వర్క్, కొత్త పర్యావరణ ఒప్పందంపై UNFCC సంప్రదింపులు (ఇది 2015 డిసెంబర్‌లో ఉంటుందని అంచనా) మరియు అభివృద్ధి కోసం ఆర్థికసాయం అందించే విధానం ముఖ్యమైనవి. జీవవైవిధ్య లక్ష్యాలు, ILO సామాజిక రక్షణ చర్యలను కూడా సమన్వయపరచాలని ఈ నివేదిక సూచిస్తుంది.

సుస్థిర అభివృద్ధి ఆర్థిక సాయంపై వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిటీ ఉజ్జాయింపు లెక్కల ప్రకారం, అత్యంత పేదరికాన్ని నిర్మూలించ డానికి అవసరమైన సామాజిక భద్రతను కల్పించడానికి సుమారు ఏడాదికి 66 బిలియన్ డాలర్లు (43 బిలియన్ల పౌండ్లు) అవసరం. ఇక నీరు, వ్యవసాయం, రవాణా, విద్యుత్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవసరమైన వార్షిక పెట్టుబడి మొత్తం సుమారు 7 మిలియన్లు అని అంచనా. గత ఏడాది విడుదల చేసిన ఒక నివేదికలో - ప్రైవేట్ రంగం నుంచి తీసుకున్న సొమ్ము; పన్నుల సంస్కరణలు, అక్రమ ఆర్థిక ప్రవాహాన్ని అరికట్టడం, అవినీతిపై కొరడా ఝుళిపించడం వంటి చర్యల వల్ల వచ్చే మిగులుబాటు చాలా కీలకమని పేర్కొన్నారు.

SDGల లక్ష్యాలను కొలిచేందుకు అవసరమైన సూచికలు: ప్రస్తుతానికి ఒక నిపుణుల బృందం ఇంకా సూచికలను తయారు చేసే పనిలో ఉంది. ప్రతి సూచికను అది ఎంత మేరకు ఉపయోగపడుతుంది, అది ఏ మేరకు సుస్థిరం అన్నదానిని బేరీజు వేసే పనిలో ఉన్నారు. ప్రతి లక్ష్యానికి సుమారు రెండు సూచికలు అవసరమవుతాయని అంచనా వేయడం జరిగింది. మార్చి 2016 నాటికి ఈ సూచికలు సిద్ధమవుతాయని భావిస్తున్నారు.

SDGలను ఏ విధంగా అమలు చేస్తారు? అన్ని గమ్యాలూ ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉన్నాయి. అందువల్ల చాలా లక్ష్యాలు ఇతర గమ్యాలకు ఉపయోగపడవచ్చు. కొన్ని సందర్భాలలో లక్ష్యాలు, గమ్యాలకు మధ్య పొంతన కుదరకపోవచ్చు. లక్ష్యాల విషయంలో ఒక సమగ్ర దృక్పథంతో వ్యవహరిస్తే అనుకున్న ఫలితాలను సాధించవచ్చు. ఉదాహరణకు - పేదరికాన్ని అంతం చేయాలనే SDG-1 లక్ష్యం,

SDG-2 కింద ఉన్న ఆహార భద్రత లక్ష్యాన్ని పూర్తి చేయకుండా, అలాగే SDG-8 కింద ఉన్న 'అందరికీ పూర్తిస్థాయి ఉత్పాదకత, గౌరవప్రదమైన పని' అన్న సూక్ష్మఆర్థిక విధాన లక్ష్యాన్ని సాధించకుండా సాధ్యపడదు. SDG-13 కింద ఉన్న వాతావరణ మార్పులకు తట్టుకునే శక్తిని పెంచకుండా SDG-10 కింద పేర్కొన్న అసమానత్వ నిర్మూలన సాధించడం జరగదు. వీటన్నిటిలో విజయం సాధించడం వల్ల మెరుగైన ఆరోగ్యం, అందరి సంక్షేమం సాధ్యపడి SDG-3ను సాధించడం వీలవుతుంది.

SDG, UNDPల పాత్రలు: ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం మరియు SDGలు ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయి. UNDP యొక్క వ్యూహాత్మక ప్రణాళికలు సుస్థిర అభివృద్ధి, ప్రజాస్వామ్యయుత పాలన, శాంతియుత నిర్మాణం, వాతావరణ, విపత్తులను ఎదుర్కొనే స్వభావం తదితర వాటిపై దృష్టి సారిస్తాయి. పేదరికం, అసమానత్వం, పాలనపై SDGల దీర్ఘకాలిక ప్రణాళికలు ప్రస్తుత UNDP కార్యక్రమానికి కేంద్రంగా ఉంటాయి. UNDP యొక్క ప్రస్తుత పనికి, దీర్ఘకాలిక ప్రణాళికలకు పేదరికంపై SDG-1, అసమానత్వంపై SDG-10, పాలనపై SDG-16లు మరీ ముఖ్యం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఒక సమగ్ర దృక్పథాన్ని కలిగి ఉండడం, బహుళ లక్ష్యాల ప్రగతికి సహకారం అందించడం చాలా అవసరం. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికి UNDP వీటిపై ప్రత్యేకంగా కృషి చేస్తోంది. MAPS దృక్పథం - మెయిన్‌స్ట్రీమింగ్, యాక్సిలరేషన్, విధానపరమైన సహకారం అన్న మూడు విధానాల ద్వారా UNDP ప్రపంచదేశాలకు సహకరిస్తుందని అర్థం చేసుకోవడం చాలా అవసరం.

* కొత్త గ్లోబల్ అజెండాను రూపొందించేందుకు, జాతీయ అభివృద్ధి ప్రణాళికలు, విధానాలపై ఆలోచించేందుకు ప్రభుత్వాలకు సహకారం అందివ్వడం అవసరం. ఆయా దేశాల విజ్ఞప్తి మేరకు ఈ పని ఇప్పటికే ప్రారంభమైంది.

* SDG లక్ష్యాలను వేగవంతం చేసేందుకు వివిధ దేశాలకు సహకారం: దీనిలో MDG యాక్సిలరేషన్ ఫ్రేమ్‌వర్క్ కొరకు గత ఐదేళ్ల అనుభవాలను వినియోగించుకోవడం జరుగుతుంది.

* సుస్థిర అభివృద్ధి మరియు పాలనపై ఐక్యరాజ్య సమితి విధానపరమైన అనుభవాన్ని ఉపయోగించుకోవడం జరుగుతుంది.

భాగస్వాములందరూ కలిసి సమిష్టిగా ఒక కొత్త అజెండాను రూపొందించడంలో సహకరించవచ్చు. భాగస్వామ్యాలను బలోపేతం చేసుకోవచ్చు. పర్యవేక్షణ మదింపు కొరకు అందుబాటులో ఉన్న సమాచారంలోని లోటుపాట్లను పూరించవచ్చు. అంతేకాకుండా, UNDG సుస్థిర అభివృద్ధి వర్కింగ్ గ్రూప్ సహాధ్యక్ష స్థాయిలో UNDG జాతీయ SDG నివేదికల తయారీ కోసం మార్గదర్శకాలు రూపొందించడానికి కృషి చేస్తుంది. ప్రస్తుతం UNDP, SDGలను అమలు చేయడానికి జరుగుతున్న అన్ని ప్రయత్నాలలో చాలా లోతుగా నిమగ్నమై ఉంది. అంతే కాకుండా, సభ్య దేశాలు తమ జాతీయ SDGలను రూపొందించుకోవడంతో వాటికి సహకరిస్తుంది.

SDGలు జనవరి 2016 నుంచి అమలులోకి వస్తాయి. SDGల తుదిగడువు 2030.

SDGలకు ముఖ్యమైన సవాళ్లు ఏమిటి?

పర్యవేక్షణ, సమీక్ష: ఏదైనా సమర్థమైన, జవాబుదారీతనం కలిగిన పాలనకు, పర్యవేక్షణ, సమీక్ష అనే వ్యవస్థలు చాలా ముఖ్యమైనవి. అందువల్ల SDGల ప్రథమ దశల్లోనే వాటిని కార్యనిర్వాహక వ్యవస్థలో కలిపివేయాలి. సంస్థాగత దృక్పథం నుంచి పర్యవేక్షణ, సమీక్ష మరియు నివేదికా వ్యవస్థలను విధానరూపకల్పనలో ఏకీకృతం చేయాల్సిన (అన్ని స్థాయిలలో) అవసరం ఉంది. నిర్ణయాలను మెరుగుపరచడంలో ఈ సమాచారాన్ని సమర్థంగా వినియోగించుకోవాలి.

భిన్న దృక్పథాలు: దీనిలో ఉత్పన్నమయ్యే ఒకానొక కీలకమైన సవాలు - సామాజిక ఆర్థిక, పర్యావరణ గణాంకాలు మరియు సూచికల విస్తృత పరిమాణం మరియు వాటి సంక్లిష్టత. ఈ కారణంగా వాటి ప్రగతిపై



**లక్ష్యం 1: పేదరిక నిర్మూలన**
**లక్ష్యం 2: అందరికి ఆహార భద్రత**
**లక్ష్యం 3: మెరుగైన ఆరోగ్యం**
**లక్ష్యం 4: నాణ్యమైన విద్య**
**లక్ష్యం 5: స్త్రీ, పురుష సమానత్వం**
**లక్ష్యం 6: పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం**
**లక్ష్యం 7: శక్తి వనరుల లభ్యత**
**లక్ష్యం 8: గౌరవప్రదమైన పని మరియు ఆర్థిక అభివృద్ధి**
**లక్ష్యం 9: పరిశ్రమ, పరికల్పన మరియు మౌలిక సదుపాయాలు**
**లక్ష్యం 10: అసమానతల తగ్గింపు**
**లక్ష్యం 11: సుస్థిర నగరాలు మరియు సమూహాలు**
**లక్ష్యం 12: బాధ్యతాయుత వినియోగం మరియు ఉత్పత్తి**
**లక్ష్యం 13: పర్యావరణ పరిరక్షణ**
**లక్ష్యం 14: సాగర వనరుల జీవుల రక్షణ**
**లక్ష్యం 15: భూతల జీవుల రక్షణ**
**లక్ష్యం 16: శాంతి, న్యాయం మరియు బలమైన సంస్థలు**
**లక్ష్యం 17: లక్ష్యసాధనకు భాగస్వామ్యాలు**



భిన్నమైన దృక్పథాలు ఏర్పడే అవకాశముంది.

ఉత్తమ కొలబద్ద మరియు మదింపు: కొలబద్దలు మరియు మదింపు కార్యక్రమాల నియమాలు రూపొందించడం కూడా ఒక సవాలే. సాంకేతిక నిలకడ, పారదర్శక నియమాలను అనుసరించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చు.

నియమనిబంధనలకు అనుగుణంగా ఉండడం, వాటి అమలు అన్నది నిర్ణయాలు తీసుకునే వారి రాజకీయ స్థిరత్వం మీద, లేదా స్థానిక భాగస్వాములు, సంస్థల సామర్థ్యాల మీద ఆధారపడి ఉంటుంది.

కార్యక్రమాల అమలులో ఎదురయ్యే లోటుపాట్లు, అడ్డంకులను గురించి చర్చించడమన్నది మరో ప్రధాన సమస్య. పాఠాలను పంచుకోవడం, పాఠాలను నేర్చుకోవడం, ఉత్తమమైన అలవాట్లను అలవర్చుకోవడం, ప్రతిపాదనలు చేయడం ద్వారా దీనిని పరిష్కరించవచ్చు.

భారతీయ నేపథ్యంలో ఎదురయ్యే సవాళ్లేమిటి? ఉత్పాదకాలను కొలిచేందుకు సూచికలను నిర్వచించడమన్నది ఒక ప్రధాన సమస్య. SDGలకు ఆర్థిక సహాయం అందించడమన్నది మరో ప్రధాన సమస్య. అందువల్ల ప్రభుత్వం తన వనరులలో చెప్పుకోదగ్గ భాగాన్ని సామాజిక రంగానికి కేటాయించాల్సి ఉంటుంది. లేనట్లైతే నిధుల విషయంలో చాలా లోటు ఏర్పడుతుంది. యాజమాన్యం రాష్ట్ర మరియు స్థానిక స్థాయి రెండింటిలో ఉండడం వల్ల పర్యవేక్షణ మరియు యాజమాన్యం మరో కీలకమైన సమస్య. కాలక్రమానుగత సమస్యలు, అధికార గణాంకాలలో అసమగ్రతల వల్ల ఈ కార్యక్రమ ప్రగతిని కొలవడం కూడా ఒక ప్రధాన సమస్యగా మారుతుంది.

దేశంలోని ఆర్థిక అసమానతను పరిష్కరించడమన్నది అన్నిటికన్నా పెద్ద సవాలు. ఆర్థిక అసమానతలో అతి స్పష్టంగా కనిపించే లైంగిక వివక్ష, జాతి, వైకల్యం, వయసు తదితర కారణాల వల్ల ఉత్పన్నమయ్యే అవకాశాలలో అసమానతలను మనం చూడాల్సి ఉంటుంది. ప్రపంచంలో 15% పనిశక్తితో భారతదేశం ప్రపంచపు రెండో అతి పెద్ద ఆర్థికశక్తిగా ఎదుగుతోంది. అయితే ఈ వేగవంతమైన అభివృద్ధి భారతదేశపు కార్మికరంగాన్ని కానీ, దేశంలోని ఉపాధి అవకాశాలను కానీ ప్రభావితం చేయలేకపోతోంది. ఆదాయంలో, ఖర్చులో అసమానతల కారణంగా పెరిగిన ఈ ఆర్థిక ప్రగతి పేదలకు లాభం చేయలేకపోతోంది. మానవఅభివృద్ధి సూచికలు తక్కువగా ఉండడానికి పేదరికమే కారణమని చెప్పవచ్చు. ఇదే అసమగ్ర అభివృద్ధికి, పేదలకు ఆర్థిక అవకాశాలు లభించకపోవడానికి కారణమని భావిస్తున్నారు. వనరులు, సేవలు అందరికీ అందుబాటులోకి రావడానికి ఒక సమ్మిళిత, ఆర్థికవృద్ధి నమూనా అవసరమైన సందర్భంలో – స్త్రీపురుషులకు జీవనోపాధులు కల్పించడానికి గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు; కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పారదర్శకత, జవాబుదారీతనం; సామాజిక సంక్షేమ కార్యక్రమాల కొరకు పన్నుల ఆదాయాన్ని సక్రమంగా వినియోగించుకోవడం; మానవ అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టి, దానిని అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే ఇది సాధ్యం. అందువల్ల 2030 నాటికి అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ప్రాధాన్యతలను నిర్ణయించుకుని, స్థానికంగా అవసరమైన ప్రణాళికలను రూపొందించుకుని, సంస్థాగత నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించి, నూతన ఆవిష్కరణల సహాయంతో ప్రణాళికలను రూపొందించుకుని వాటిని సమర్థంగా అమలు చేసినప్పుడే SDGలను సాధించడం సాధ్యపడుతుంది.

మొత్తంగా చూస్తే, ఒకటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది – ఆర్థిక అసమానతలకు మూలాలను నిర్మూలించనంత వరకు దేశాలు పేదరికాన్ని నిర్మూలించలేవు. ఇక్కడే ఇతర పరిష్కారాలు విఫలమైన చోట, SDGలు విజయం సాధించగలవు. ✷

# డా॥ బ్రహ్మదేవ్ శర్మ



ప్రజల హక్కులకై నిరంతరం కృషిచేసి 'BD శర్మ'గా పిలబడిన డా॥ బ్రహ్మదేవ్ శర్మ 1930 సం॥రంలో జన్మించారు. ఈయన బహుముఖ ప్రజ్ఞాశాలి. వెనుకబడినవర్గాల/కులాల సంక్షేమ సంస్థకు ఛైర్‌పర్సన్ పదవీ విరమణ పొందిన ఐ.ఏ.ఎస్ అధికారి, భారత జనాందోళన సంస్థ అధ్యక్షుడు మరియు గిరిజనుల సమస్యలపై ప్రత్యేక గళం విప్పిన గొప్ప నాయకుడు.

BD శర్మ గారు గణిత శాస్త్రంలో డాక్టరేటు డిగ్రీ పొందిన తరువాత 1952-53 సం॥రంలో సివిల్ సర్వీసులో చేరారు. ఈయన అప్పటి సమైక్య మధ్యప్రదేశ్ లోని బస్తర్ జిల్లా కలెక్టర్‌గా 1950 నుండి 1981 వరకు పనిచేశారు. తరువాత షిల్లాంగ్‌లో ఉన్న నార్త్-ఈస్టర్న్ హిల్ యూనివర్సిటీకి వైస్-ఛాన్స్‌లర్‌గా 1981-86 వరకు పనిచేశారు. అలాగే వెనుకబడిన వర్గాలు/కులాల కమీషనర్‌గా 1986 నుండి 1991 సం॥రం వరకు పనిచేసి పదవీ విరమణ తరువాత 1992 సం॥రంలో 'జనాందోళన' అనే సంస్థను బస్తర్‌లో స్థాపించారు.

BD శర్మ గారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పనిచేసినప్పుడు గిరిజనుల కోసం చేసిన విధానాలు రూపకల్పనతో బాధ్యతాయుతంగా ఉండేవారు. జాతీయ ఎజెండాలో భాగంగా ఉన్న గిరిజనుల మనుగడకు కీలకాయుధంగా గల 5వ షెడ్యూలును తిరిగి తీసుకరావడంలో చాలా కృషిచేశారు. ఇదేకాకుండా కలెక్టరుగా పనిచేసినప్పుడు గిరిజనుల కొరకు చాలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. కొన్ని సందర్భాలలో కలెక్టర్‌గా భూమిలేని వారికి భూమి పట్టాలను మంజూరు చేయుట, మైనింగ్‌ను ఆపివేయడం, విదేశీ కార్పోరేషన్‌ల అనుమతి రద్దుచేయడం వంటి నిర్ణయాలు తీసుకోవడంతో ఆయనను ప్రజలు బస్తర్ హీరోగా పిలిచేవారు.

కమీషనర్‌గా ఆయన స్థానిక స్వపరిపాలనా వికేంద్రీకరణ అనేది PESA 1996 మరియు అటవీ చట్టం వంటి కీలకమైన చట్టసాధన ద్వారా సాధ్యమవుతుందని గుర్తించి చట్టసాధనకు కృషిచేశారు. అలాగే గిరిజన ఉపప్రణాళికను తీసుకొచ్చింది కూడా BD శర్మగారే.

BD శర్మ గారు 1991 నుండి పూర్తిగా గిరిజనులతో ఉంటూ ఒక కార్యకర్తగా వారి ఇబ్బందులను గమనించేవారు. న్యాయం అనేది గిరిజనుల ఆచార సాంప్రదాయాలకు సంబంధించినదై ఉంటూ, స్వయం పాలనతో వారి సమస్యలను వారే తీర్చుకునేటట్లుగా ఉండాలని, ఆ ఆలోచన ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు గుర్తింపు కలగాలని వాదించేవారు.

గిరిజన ప్రజలకోసం 'అభివృద్ధి' అనే భావన పెరగడం లేదా విస్మరించడం వల్ల అభివృద్ధి జరగదు వారిని ఆ పరిస్థితుల నుండి బయటకు తీసుకరావడం అభివృద్ధి అని ఆయన చెప్పేవారు. గిరిజనులు, రైతులు, శ్రామికులు మరియు అట్టడుగువర్గాలవారు కలిసి పోరాడటం ద్వారా తమ హక్కులను సాధించవచ్చని BD శర్మ చెప్పేవారు.

గిరిజనులు వారి హక్కుల కొరకు పోరాడుటకు నీరు, అడవి మరియు భూమిలను సరైన ఆయుధాలుగా సూచించారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 'మా ఊరిలో మా రాజ్యం' అనే నినాదాలతో ఆదివాసుల హక్కుల పోరాటంతో సహకరిస్తున్న మరియు అభివృద్ధిలో పాల్గొన్న 'సమత' వంటి సంస్థలకు సహకరించారు. ఆయన మావోయిస్టులను అడవులలో కాకుండా జనంతో ఉంటూ, అసంఘటిత రంగా శ్రామికులు మరియు రైతులతో సంబంధాలు పెంచుకుంటూ పోరాటం చేయడం ద్వారా ఆశయాలు సాధించవచ్చని సూచించేవారు.

ఇదేకాకుండా BD శర్మ షిల్లాంగ్ యూనివర్సిటిలో ముందున్న వైస్‌ఛాన్స్‌లర్‌ను కాల్చి చంపినప్పుడు వేరేవాళ్ళు ఎవరూ వెళ్ళుటకు అంగీకరించని అత్యవసర BD శర్మ వైస్‌ఛాన్స్‌లర్‌గా చేయుటకు అంగీకరించారు. అలాగే కమీషనర్‌గా పనిచేసినప్పుడు తప్పని పరిస్థితిలో ఒక్క రూపాయిని పారితోషికంగా స్వీకరించారు. ఇంతేకాకుండా ప్రజల శ్రేయస్సుకోరి ఢిల్లీలో 'జనాందోళన' అనుబంధశాఖను ప్రారంభించి తన పింఛను సొమ్ముతో కార్యక్రమాలను సాగించారు.

ప్రభుత్వం నుండి BD శర్మ గారికి ఎటువంటి అవార్డులు అందక పోయినప్పటికీ ఇందిరాగాంధీ మరియు ఇతర మంత్రుల నుండి గుర్తింపు పొందిన వ్యక్తిగా నిలిచారు. మరియు నర్మద, పోలవరం ప్రాజెక్టు బాధితులకు అండగా నిలిచారు.

అలాగే 2012 సం॥రంలో మావోయిస్టుల ద్వారా కిడ్నాపైన 'సుక్‌మా జిల్లా కలెక్టర్ అలెక్స్‌పాల్ మీనన్'ను విడిపించడంలో BD శర్మ గారి పాత్ర కీలకమైనది.

BD శర్మ గారు అభివృద్ధిపై జరిగిన భారతదేశంలో గల అన్ని సమావేశాలకు పిలుపు రాకుండానే హాజరై వాటి మూలాలు గురించి మరియు పరిష్కారాలు గురించి హిందీ మరియు ఇంగ్లీష్ భాషలలో ఒక ఉపాధ్యాయునిల ప్రసంగించేవారు ఆయన బస్తర్ నుండి బయటకి వెళ్ళిపోయిన తరువాత బస్తర్ పరిస్థితిని గురించి ఇలా ఆలోచించేవారు. విదేశీ కంపెనీలు గిరిజన ప్రాంతాలలో ఏమి చేస్తాయి? ఆదివాసీయులు మున్ముందు ఎలా అభివృద్ధి చెందుతారు? గిరిజనులు వారి హక్కుల కోసం సాయుధ పోరాటం కాకుండా ఇంకా ఏమి చేయొచ్చో వంటివి ఆలోచించారు.

BD శర్మ గారు ఆదివాసీయులు హక్కులు మరియు అట్టడుగు వర్గాల వారి కోసం వివిధ స్థాయిలలో 22 పుస్తకాల వరకు వ్రాసారు. అందులో 'ది వెబ్ ఆఫ్ పావర్టీ', 'ఫిఫ్టీ ఇయర్స్ ఆఫ్ యాంటీ పంచాయతీరాజ్', 'దళిత్స్ బిట్రాయిడ్', 'ట్రైబల్ డెవలప్‌మెంట్ ది కాన్సెప్ట్ అండ్ ట్రేడ్', 'కెన్ వియ్ ఎఫర్ట్ టు థింక్' మరియు 'ది టేల్ ఆఫ్ టూ నేషన్స్' వంటివి అతి ప్రాచీనమైనవి.

చివరిగా ఆయన కొన్నాళ్ళు అనగా 2014 వరకు మతిమరుపు వ్యాధితో బాధపడుతూ, కుమారుడు మరియు కోడలి సంరక్షణలో ఉంటూ 2015లో తన సొంత ఊరైన గ్వాలియర్‌లో తన నివాసంలో చివరి శ్వాసను విడిచారు. ✸

# పాయకరావుపేట మండల మహిళా సమాఖ్య

'పాయకరావుపేట మండల మహిళా సమాఖ్య (MMS)' పాయకరావుపేట మండలం, విశాఖ పట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. ఇది 2004 సం॥రంలో ఏర్పాటై 2006 సం॥రంలో సొసైటీగా రిజిష్టర్‌గా నమోదైంది. ఇది 24 గ్రామపంచాయతీల నుండి ఏర్పాటైన 69 గ్రామైక్య సంఘాల(VO)ను కలిగి ఉంది. MMS మొత్తం 1818 స్వయం సహాయక సంఘాలు(SHGలు)ను కలిగి ఉండగా అందులో 52 సంఘాలు వికలాంగులకు చెందినవి. మొత్తం SHGలలో 19,999 మంది సభ్యులు కలిగి ఉన్నారు.

MMS ఆఫీస్ బేరర్లు: అధ్యక్షురాలు – పి. ప్రభావతి, కార్యదర్శి – ఎస్. చిట్టెమ్మ, కోశాధికారి – కె. తలుపులమ్మ ఉన్నారు. MMSలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (APM) నలుగురు క్లస్టర్ కో–ఆర్డినేటర్లు (CC) అకౌంటెంట్లు, కమ్యూనిటీ సర్వేయర్, బాలబడి కో–ఆర్డినేటర్, కమ్యూనిటీ కార్యకర్త (వికలాంగుల), సంజీవిని ఔషధ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్ మరియు 69 మంది VO అసిస్టెంట్లు పనిచేస్తున్నారు.

ఈ MMS ప్రతినెల 10వ తేదీన సమావేశమవుతుంది. సమావేశంలో ఎజెండా తయారు చేసుకొని సామాజిక పెట్టుబడి నిధి (CIF) వసూలు, స్త్రీనిధి వసూలు, VO సమస్యలు, సిబ్బందితో సమస్యలు మరియు సంక్షేమ పథకాలు వంటి వాటి గురించి చర్చిస్తారు. MMS ప్రతినెల జిల్లా సమాఖ్య సమావేశానికి హాజరవుతుంది. అలాగే ప్రతినెల 30వ తేదీన అన్ని VO అసిస్టెంట్లను, APM మరియు CCలను సమీక్షిస్తుంది.

ఉపకమిటీలు: CIF రికవరీ కోసం CIF కమిటీ, సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కొరకు నిరుపేదల కమిటీ మరియు VOల పర్యవేక్షణ కొరకు పర్యవేక్షణ కమిటీ అను మూడు కమిటీలను ఏర్పాటు చేశారు.

MMS ప్రతి SHGలలో నుండి రూ.1000లు సభ్యత్వం రుసుం కింద వసూలు చేస్తుంది. MMS, CIFక్రింద ఇందిరా క్రాంతిపథం ద్వారా సుమారు రూ.70,00,000లు మరియు స్త్రీనిధి పథకం ద్వారా రూ.4,10,42,290లు కలిగి ఉంది. అలాగే అభయహస్తం బీమా ద్వారా 7,420 మంది ఆమ్ ఆద్మీ ద్వారా 5,732 మంది లబ్ధి పొందారు. ఈ MMS, CIF మరియు స్త్రీనిధి నుండి SHGలలో లకు వివిధ రకాలైన ఆదాయం పెంచే కార్యక్రమాలు అనగా వ్యవసాయం పెట్టుబడులు, పాడి పరిశ్రమ, చిన్న వ్యాపారాలు మొ.వి వాటికి అప్పు ఇస్తుంది. ఈ MMS మండలం ఆధ్వర్యంలో జరిగే సామాజిక కార్యక్రమాలకు మరియు ర్యాలీలలో పాల్గొంటుంది. ✸



# విజన్

'విజన్' గ్రామీణాభివృద్ధి సంస్థ. ఇది 1999 ఆగష్టులో మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ఉంది. ఇది సొసైటీ చట్టం కింద నమోదైంది. ఈ సంస్థకు డైరెక్టర్‌గా కైలాస్ వనగిరి ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ మరియు నిజామాబాద్ జిల్లాలలో పనిచేస్తుంది. ఇది విద్య, ఆరోగ్యం మరియు పౌష్టికాహారం, పారిశుద్ధ్యం, వ్యవసాయం మరియు నైపుణ్యాభివృద్ధి రంగాల కేంద్రీకృతంగా పనిచేస్తుంది.

బాలకార్మిక నిర్మూలన–విద్య పథకంలో భాగంగా ఈ సంస్థ 2,462 మంది బాలకార్మికులను మెదక్ మరియు నిజామాబాద్ జిల్లాలలో గుర్తించి, వారి కుటుంబాలతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారు తిరిగి బడిలో చేరేటట్లు చేయడం. ఈ పథకంలో భాగంగా బాలికలను ఉన్నత విద్యలో చేరుటకు ప్రాథమిక విద్యలో బలోపేతం చేయటం, మరియు వారు ఉన్నత విద్యనభ్యసించుటకు కావలసిన వసతులను కల్పించటం. దీనిలో భాగంగా గజ్వేల్ మరియు రామాయంపేట మండలాలలో బడి బయటపిల్లలు మరియు పరీక్షలలో ఉత్తీర్ణులు కానీ పిల్లలను గురించి సర్వే నిర్వహించడం జరిగింది. పరీక్షలలో ఉత్తీర్ణులు కానీ పిల్లలకు తర్ఫీదునిచ్చి వారిని చదువుతో పాటు టైలరింగ్, ఎంబ్రాయిడరీ మరియు చేతికుట్టు వంటి నైపుణ్యాలను హైదరాబాద్‌లో గల రాష్ట్ర ప్రభుత్వ సామాజిక సంక్షేమ బోర్డు ద్వారా ఇప్పించారు.

విజన్ 2005 సం॥లో యూనిసెఫ్ మరియు మెద్వాన్ సంస్థలు సహకారంతో అల్లాదుర్గ్ మండలంలో శిశుమరణాలు మరియు బాలింతల మరణాల రేటు తగ్గించుటకు కృషిచేయుట. గజ్వేల్ మండలంలో కుటుంబ సమస్యలతో ఇబ్బంది పడే వారి గురించి 2012 సం॥రంలో కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మెప్మా సహకారంతో సిద్ధిపేటలో 300 మందికి కంప్యూటర్ విద్యపై శిక్షణలు కల్పించారు. నీటి వినియోగదారుల సంఘాల బలోపేతం కొరకు నీటి నిర్వహణ పథకం కింద 44 ఇరిగేషన్ టాంక్‌లను మరమ్మత్తు చేయించింది.ఇది 2006లో హైదరాబాద్ సామాజిక సంక్షేమ బోర్డు వారి సహకారంతో మెదక్ జిల్లాలో రామాయంపేట మరియు శంకరంపేట గ్రామాలలో 0–6 సం॥ల లోపు పిల్లలకు పిల్లల సంరక్షణా పథకంలో భాగంగా 5 'క్రచ్'లను ఏర్పాటు చేశారు. ఆరోగ్యం మరియు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించారు. కలపేతర అటవీ ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. విజన్ 15 సం॥రాల కాలంలో నిజామాబాద్ మరియు మెదక్ జిల్లాలలో ఉన్న గ్రామీణ జనాభా యొక్క జీవన పరిస్థితులలో మార్పుకు కృషిచేస్తున్నారు. ✸

## శిక్షణా సంస్థలు

**1. వికాస్ భారతి**
http://www.vikasbharti.net/actv/vcnl_trng.htm

**2. సొసైటీ ఫర్ అప్‌లిఫ్ట్‌మెంట్ ఆఫ్ పీపుల్ విత్ పీపుల్స్ ఆర్గనైజేషన్ & రూరల్ టెక్నాలజీ**
http://www.supportjharkhand.org/TrainingCapacitybuilding.aspx

**3. బద్లావో ఫౌండేషన్**
http://www.badlao.org.in/wtdo/adcy_loby/index.htm

**4. ఉద్యోగిని**
http://udyogini.org/training/

# నాగజ్యోతి గ్రామైక్య సంఘం

నాగజ్యోతి గ్రామైక్య సంఘం (VO), గారెపల్లి గ్రామం, కాటారం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి చెందినది. ఈ VOని ఏప్రిల్, 2010 సం॥రంలో ఏర్పాటుచేశారు. ఈ VO పరిధిలో 20 మహిళా స్వయం సహాయక సంఘాలు (SHGలు), 215 సభ్యులతో ఏర్పాటు చేయబడింది. ఆఫీస్‌బేరర్లు: అధ్యక్షులు-బి.కళ, కార్యదర్శి-మంజుల, కోశాధికారి-శారద. ఇందులో అన్ని SHGల అధ్యక్షులు ఈ VOలో నిర్వాహణ కమిటీగా ఉంటారు.

ఈ VO ప్రతి సభ్యురాలి నుండి రూ.10/-లు మరియు SHGల నుండి రూ.100/-లు సభ్యత్వ రుసుము క్రింద వసూలు చేస్తుంది. అలాగే VO మండల సమాఖ్యకు రూ.500/-లు సభ్యత్వ రుసుముతో పాటు నెలవారీగా రూ.1000/-లు మూలధనం వాటా క్రింద చెల్లిస్తుంది. ప్రతినెల 3 మరియు 18వ తేదీలలో VO సమావేశాలను అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఇట్టి సమావేశాలకు గైర్హాజరు అయిన సభ్యుల నుండి రూ.20/- వసూలు చేస్తున్నారు. ఇట్టి అద్దె భవనానికి VO రూ.250/-లు అద్దెను చెల్లిస్తుంది. కమ్యూనిటీ కార్యకర్తకు రూ.2000/-లు వేతనంగా చెల్లిస్తుంది.

ఈ VO బ్యాంక్ ద్వారా రూ.6,95,000ల వరకు రుణం తీసుకొని SHGలకు రూ.5,80,000 అప్పు ఇవ్వడం జరిగింది. అలాగే మండల సమాఖ్య నుండి రూ.7,21,600లు ఆదాయాభివృద్ధి కార్యక్రమం క్రింద పొందింది. ఈ VOలో 3 SHGలు ఉన్నతి పథకం కింద రూ.2,25,000లు పొందినారు. ఈ VO 14 రకాల పుస్తకాలను కలిగి ఉంది, ముఖ్యంగా తీర్మాణ పుస్తకం, రశీదు పుస్తకం, క్యాష్‌బుక్, ఓచర్‌బుక్, లోన్‌లెడ్జర్, స్టాక్ ఓచర్ మరియు వ్యక్తిగత పాస్‌పుస్తకాలను నిర్వహిస్తుంది. ఈ VO సభ్యులకు ఎస్సీ, ఎస్టీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, అంతర్గత అప్పులు, సామాజిక పెట్టుబడి నిధి (CIF) ఇస్తుంది. అభయహస్తం పథకం ద్వారా ఈ VO నుండి 35 మంది సభ్యుల పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు ఉపకారవేతనాలు పొందారు మరియు 5గురు సభ్యులు పింఛన్లు పొందుతున్నారు. ఈ VO మరణించిన ముగ్గురు సభ్యురాళ్లకి అభయహస్తం క్రింద రూ.30వేలు అందజేసింది. ఈ VO 7 రకాల కమిటీలను నిర్వహిస్తుంది. ఒక్కో కమిటీలో నలుగురు సభ్యులు ఉంటారు. అవి: 1. జెండర్ కమిటీ, 2. ఇన్సూరెన్స్ కమిటీ, 3. నిరుపేదల కమిటీ, 4. ఆడిట్ కమిటీ, 5. హెల్త్ అండ్ న్యూట్రీషనల్ కమిటీ, 6. మార్కెటింగ్ కమిటీ, 7.లోన్ రికవరి కమిటీ. ✷

పథకం/కార్యక్రమం

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గారెపల్లి గ్రామం, కాటారం మండలం, కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 2006 సం॥రం నుండి విజయవంతంగా అమలవుతుంది. ఈ గ్రామంలో మొత్తం 1250 మంది జాబ్‌కార్డులు పొందారు. గ్రామంలో 30 శ్రమశక్తి సంఘాలు (SSS) ఉన్నాయి.

ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) సూచనల మేరకు రాజయ్య-అదనపు ప్రోగ్రాం ఆఫీసర్ (APO), APO సూచనల ద్వారా రమేష్-టెక్నికల్ అసిస్టెంట్ (TA), మరియు TA సూచనల ద్వారా రాజమణి-ఫీల్డ్ అసిస్టెంట్ (FA)పనిచేస్తారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబం సం॥రంలో 100 రోజులు పనిని, వికలాంగులకు 150 రోజుల పనిని కల్పించడం జరుగుతుంది. FA క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించడం, లబ్ధిదారుల హాజరును నమోదు చేయటం, పని పరిమాణం కొలతలను తీసుకొని ఎప్పటికప్పుడు పై అధికారులకు నివేదించటం జరుగుతుంది. లబ్ధిదారులు చేసిన పనికి రోజుకు రూ.180లు పొందుతారు. ఇట్టి డబ్బులను పోస్ట్ ఆఫీస్‌లో బయోమెట్రిక్ విధానం ద్వారా పొందుతారు. ఈ పథకం ద్వారా గ్రామంలో లబ్ధిదారులు ఆదాయ భద్రతను పొందుతున్నారు. ఈ పథకం పనులు ఎక్కువగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఉంటాయి. ఈ మూడు నెలల్లో 20 శాతం ఎక్కువ వేతనం పొందుతారు. ఇందులో భాగంగా చెరువులో పూడిక తీయడం, చెక్ డ్యాంల నిర్మాణం, రోడ్ల నిర్మాణం, కందకాలు తొలగించడం, కరకట్టలను నిర్మించడం, SC, ST భూములను సాగుచేయుట వంటి కార్యక్రమాలు చేస్తారు. అలాగే పారిశుద్ధ్యంలో భాగంగా 1390 మరుగుదొడ్లను నిర్మించారు. ఇంకా 440 మరుగుదొడ్లు నిర్మాణంలో ఉన్నాయి. ✷

సదుపాయం

## గారెపల్లి అంగన్‌వాడీ కేంద్రం

కరీంనగర్ జిల్లా, కాటారం మండలం, గారెపల్లి గ్రామంలో 2 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. గ్రామ మొత్తం జనాభా 1628. ఇందులో 1-అంగన్‌వాడీ కేంద్రాన్ని 1984 సం॥రంలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో 24 మంది పిల్లలు నమోదు కాగ, వారిలో ప్రస్తుతం 10 (మగ-6, ఆడ-4) మంది పిల్లలు, 7గురు గర్భిణీలు మరియు 6గురు బాలింతలు సేవలను పొందుతున్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రానికి టీచర్‌గా అమృత, ఆయాగా జయలు పనిచేస్తున్నారు. ఇది ఉ॥9 గం.ల నుండి సా॥4 గం.ల వరకు పనిచేస్తుంది.

ఈ కేంద్రంలో పిల్లలకు ప్రతిరోజు ఉడికించిన వేరుశనగలు, శనగలు మరియు పాలను అందిస్తున్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు కోడిగ్రుడ్డు, 200మి॥లీ పాలను ఆహారంగా ఇస్తున్నారు.

ఈ కేంద్రంలో పిల్లలకు టీచర్ పాఠశాల పూర్వవిద్యలో భాగంగా ఆటపాటల ద్వారా విద్యను చెప్పటం, బొమ్మలతో ఆడించటం, పాటలు పాడించడం వంటివి చేస్తారు.

అంగన్‌వాడీ కేంద్రం ద్వారా 3 నెలలకు ఒకసారి గ్రామంలో సర్వే చేసి 0-5 సం॥రంలోపు పిల్లలకు పోలియో వ్యాక్సిన్లు, మాత్రలు ఇప్పించడం, కిశోర బాలికలకు మరియు గర్భిణీలకు ఐరన్ మాత్రలు గ్రామ ANM మరియు ఆశా కార్యకర్తలు సహకారంతో సరఫరా చేస్తారు.

ఈ కేంద్రానికి కావల్సిన ఆహార పదార్థాలు కాటారం మండల ICDS కార్యాలయం నుండి పంపిణీ చేయబడుతుంది. అలాగే ఈ కేంద్రాన్ని CDPO, మరియు సూపర్‌వైజర్‌లు పర్యవేక్షణ చేస్తారు. ✷

# నూతన జీవనోపాధులు

## స్వీట్‌కార్న్




**స్వీట్‌కార్న్** (ఉడకబెట్టిన మొక్కజొన్న) అమ్మకం ఇటీవల కాలంలో నూతన జీవనోపాధిగా మారి ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. ముఖ్యంగా స్వీట్‌కార్న్ అమ్మకం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తూ, వినియోగదారులకు కమ్మని రుచులను, మంచి పోషకవిలువలతో కూడిన ఆహారంను అందిస్తుండటంతో ప్రజలు అమిత ఆసక్తిని చూపుతున్నారు.

నేటి ప్రజలు తమ తమ పనులలో బిజీగా ఉండటం, ఆహారానికై రోడ్ల ప్రక్కన ఉండే చిరుతిళ్లను ఆశ్రయించి తీసుకోవడంతో, అనారోగ్యానికి గురవటం మూలంగా, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రకృతి సహజ సిద్ధ ఉత్పత్తయిన స్వీట్‌కార్న్ రుచుల కొరకు వివిధ సుగంధ పదార్థాలు జతచేయటం ద్వారా మంచిరుచి వల్ల ప్రజలు వీటికి ఎక్కువ ఆకర్షితులవుతున్నారు. ఇది కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ కలిగి ఉండి పెరూలిక్ ఆసిడ్ వల్ల యాంటీ క్యాన్సర్ వ్యాధికారకంగా పనిచేస్తుంది.

స్వీట్‌కార్న్ తయారీకిగాను ముడిసరుకులైన మొక్కజొన్న కండెలను సమీపంలో ఉత్పత్తి మార్కెట్స్, కూరగాయల మార్కెట్‌లో నుండి తీసుకువచ్చి తయారు చేస్తున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న కండెల యొక్క తొక్కలను తీసేసి వాటిని శుద్ధమైన మంచినీటిలో 30ని॥లు ఉడకబెట్టి వాటికి నిమ్మరసం, తగినంత ఉప్పు జతచేసినట్లయితే స్వీట్‌కార్న్ వినియోగదారులకు సిద్ధం చేసిపెడతారు.

ఇటీవల కాలంలో పెద్ద పెద్ద రెస్టారెంట్/హోటల్‌లలో ఈ స్వీట్‌కార్న్‌ను ఎక్కువ మొత్తంలో అమ్ముతున్నారు. మామూలుగా రోడ్లకిరుప్రక్కల పుట్‌ఫాత్‌పై అమ్మే స్వీట్‌కార్న్ టీ కప్పుకు రూ. 20లకు అమ్ముతారు. సగటునా వ్యాపారి రోజుకు అన్ని ఖర్చులు పోను రూ. 300-500ల వరకు సంపాదిస్తారు. ఇట్టి లాభం వ్యయసాయ సీజన్ల వారీగా, మార్కెట్‌లో అమ్మకం ఆధారంగా ఉంటుంది.

స్వీట్‌కార్న్ వ్యాపారం చాలామందికి (ముఖ్యంగా రైతులకు, కూరగాయల దుకాణాల యజమానులకు, దళారులకు, ఆటోడ్రైవర్లకు, శ్రామికులకు, వంటచెరుకు అమ్మేవారికి, తోపుడు బండి తయారీదారులకు, సైకిల్ మెకానిక్‌లకు) ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.

స్వీట్‌కార్న్ అమ్మకందారులు తక్కువ పెట్టుబడి, తక్కువ రిస్క్, తక్కువ మానవవనరులను వినియోగించుకొని అధిక లాభాలను పొందుతున్నారు. దీనికి తోపుడు బండి, వంటచెరకు లేదా కిరోసిన్ స్టౌ, తగినంత నీరు, గిన్నెలు, ఉప్పు, మసాలా, నిమ్మకాయలు, టీకప్పులు, స్పూన్‌లు అవసరం ఉంటుంది.

ఈ వ్యాపారం ఎక్కువగా స్కూల్, కాలేజీలు, సినిమా హాల్‌లు, బస్టాండులు, రైల్వేస్టేషన్లు, బహిరంగ ప్రదేశాలలో ఎక్కువ డిమాండ్ కలిగి ఉంటుంది.

ఈ స్వీట్‌కార్న్ వ్యాపారానికి క్రమంగా వినియోగదారులు పెరుగుతున్నారు. దీనినుండి ఉపాది పొందే వారు కూడా పెరుగుతున్నారు. ✸

## వ్యాపారం

**వ్యక్తిగత**



కొబ్బరి బొండాలు అమ్మకం

**సమిష్టి**



ESHG సభ్యులచే చీరల వ్యాపారం

## జీవన తంత్రం

# ఈ ప్రపంచం ఒక పెద్ద అద్దం వంటిది...



ఒక రోజు ఒక కుక్క పూర్తిగా అద్దాలతో కట్టిన మ్యూజియంలోకి వచ్చింది. అక్కడ ఎవరూ లేరు. ఆ హాలు నిండా అద్దాలు ఉండటం వల్ల, ఆ కుక్క చుట్టూ ఎన్నో కుక్కలు ఉన్నట్లు కనిపించింది. నిజంగానే చాలా కుక్కలు ఉన్నాయనుకుని వాటిని భయపెట్టడానికి పండ్లు బయట పెట్టి అరిచింది. అద్దాలలో కూడా అలాగే కనిపించింది. ఖాళీగా ఉండటం వల్ల శబ్ధం మరింత ప్రతిధ్వనించింది. అద్దాల దగ్గరికి వెళ్లేసరికి ఆ కుక్కలు కూడా తన మీదకు వస్తున్నట్లు భ్రమించింది.

రాత్రంతా అలాగే గడిచింది. తెల్లవారి మ్యూజియం కాపలా వాళ్ళు వచ్చి చూసేసరికి ఆ కుక్క చాలా దీనంగా, ఒంటి నిండా గాయాలతో లేవలేని స్థితిలో, దాదాపు చనిపోవడానికి సిద్ధంగా ఉంది. కాపలావాళ్ళు ఆశ్చర్యపోయారు. ఎవ్వరూ లేని చోట కుక్కకు గాయాలు ఎట్లా తగిలాయి? ఎవరు దీనిమీద దాడి చేశారు? అని...ఆ కుక్క తన ప్రతిబింబాలతోనే పోట్లాడింది. వాటిపై దాడి చేస్తున్నాను అనుకుని తనకు తానే భయంకరంగా గాయాలు చేసుకుంది. ఈ ప్రపంచం కూడా సరిగ్గా అలాంటిదే.

అది మనకు మంచి కానీ, చెడు కానీ చేయదు. మన ఆలోచనలు, మన మనస్తత్వమే మన మంచి చెడులను నిర్ణయిస్తుంది. మన చుట్టూ జరుగుతున్నది అంతా మన ఆశలు, కోరికలు, ఆలోచనల ఫలితమే. ఈ ప్రపంచం ఒక పెద్ద అద్దం వంటిది. మనం మంచిగా ఉంటే అందరూ మంచిగానే కనబడతారు.

**నీతి: అద్దం ముందు ఆనందంగా ఫోజు ఇవ్వండి. అంతా ఆనందంగానే ఉంటుంది.** ✷

## వ్యాపారం

**సామాజిక**

### జస్టీస్ సొసైటీ ద్వారా మెడికల్ క్యాంప్



### డిసెంబర్ 18, అంతర్జాతీయ వలసల దినోత్సవం



# పుస్తకాలు

క్లాసిక్ పుస్తకం

## ది ఇన్విజబుల్ మ్యాన్



**రచయిత:** హెచ్.జి.వెల్స్

హెచ్.జి.వెల్స్ రాసిన 'ది ఇన్విజబుల్ మ్యాన్' అను విజ్ఞానశాస్త్ర కల్పిత పుస్తకం 1897 సం॥రంలో ప్రచురించబడి, జాతీయ ఉత్తమ పుస్తక అవార్డును కూడా పొందింది. ఈ పుస్తకం సివిల్ రైట్స్ మూమెంట్ ముందు కాలం నాటిది. ఇది అప్పటి నల్ల మరియు తెల్ల వారి మధ్య ఉండే జాత్యాహంకారానికి అనుసంధానిస్తూ రచయిత వ్రాశారు. ఒక నల్లజాతి యువకుడు కళాశాలలో జాత్యాహంకారానికి గురై, తనను ఒక మనిషిగా కూడా చూడని సమాజంలో ఎలా మనుగడ సాగించాడు, తదుపరి అది ప్రతీకారంగా ఎలా మారుతుందనే దానిపై ఊహించి వ్రాసినదే ఈ పుస్తకం.

ఈ పుస్తకంలో 'గీఫెన్' అను విజ్ఞాన శాస్త్రవేత్త ప్రధానపాత్రగా ప్రయోగశాలపై తనకు గల అభిరుచితో చేసిన దృశ్యశాస్త్ర ప్రయోగాన్ని స్వయాన తనపై ప్రయోగించిన, అది విఫలమై అతన్ని అదృశ్యంగా మారినతీరును ఇందులో చాలా చక్కగా వివరించారు.

గిఫెన్ ఇన్విజబుల్‌గా మారిన తరువాత తిరిగి శత్రువులపై ప్రతీకారం తీర్చుకొనుటకు, కోపావేశాలతో 'ఐపింగ్' అనే గ్రామానికి చేరి తన చిన్ననాటి మిత్రుడైన కెంప్ ఇంటికి ప్రక్కనే ఇల్లు అద్దెకు తీసుకొని ఉన్నాడు.

చివరికి గిఫెన్ తనమిత్రుడు కెంప్‌తో తన ఇన్విజబిలిటీ గురించి అలాగే తన ప్రతీకారంతో దేశంలో భయభ్రాంతులను సృష్టిస్తానని, దానికి నీ సహకారం కావాలని అడగటం, కెంప్ అతని ఆలోచనలను విని పోలీసులకు అప్పగించుట మరియు పోలీసుల నుండి తప్పించుకొని ఇన్విజబుల్ మ్యాన్ ఒక అల్లరిమూక చేతిలో బందించబడి ఎలా చంపబడ్డాడనేది వివరించారు. ఇన్విజబుల్ మ్యాన్ చితికిన శరీరంతో ప్రాణాలను విడిచే ముందు విజిబుల్‌గా ఎలా మారాడనేది చాలా గొప్పగా వివరించాడు.

ఈ పుస్తకం ద్వారా 'హెచ్.జి.వెల్స్' కొన్ని భావోద్వేగాలు మరియు అహేతుక చర్యలు కలిగిన మనుషుల ద్వారా మన సామాజిక మరియు రాజకీయ దృశ్యాలను ఎలా మారుతాయి వివరించాడు. అలాగే విజ్ఞాన మరియు సాంకేతిక శాస్త్ర ప్రయోగాల నియంత్రణలో మంచి కన్నా చెడు ఎక్కువ జరగడానికి గల పరిస్థితులను వివరించాడు.

ఈ పుస్తకం ప్రపంచంలో ఉన్న అన్ని వర్గాలు మరియు జాతుల వారికి ఉపయోగకరంగా ఉంటుంది. ✱

లేటెస్ట్ పుస్తకం

## పూర్ ఎకనామిక్స్



**రచయితలు:** అభిజిత్ వి బెనర్జీ, ఈస్థర్ డుఫ్లో

ఇండియా, కెన్యా, మొరాకో, ఇండోనేషియా మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో రచయితలు 15 సంవత్సరాలు పాటు క్షేత్రస్థాయిలో 'గ్లోబర్ పావర్టీ'పై చేసిన నిశితమైన పరిశోధనే ఈ పుస్తకం. ఇది అర్థశాస్త్ర సాహిత్యాన్ని అనుసరిస్తూ, సూక్ష్మమైన ప్రశ్నలతో బహుముఖ విధాలుగా మరియు పేదల సంక్లిష్ట జీవితాల గురించి పరిశీలన చేసి రూపొందించే విధానాలు అనేవి స్వచ్ఛమైనవిగా ఉండాలని వివరిస్తుంది. ఇది కేవలం పేదల గురించి చేసిన నిర్దిష్టమైన పరిశోధన గురించి మాత్రమే కాకుండా వాటికి కావలసిన అనుభవ పూర్వకమైన సలహాలను సూచిస్తుంది. ఇందులో కొన్ని ప్రశ్నలకు అనగా; పేదలు పొదుపుకు బదులుగా అప్పులు ఎందుకు చేస్తారు? వారు ఎందుకు మత్తుపానియాలపై ఖర్చు చేస్తారు? ఎటువంటి వ్యాపారం చేపట్టినా ఎందుకు అభివృద్ధి చెందలేరు? వాటి సమాధానాలను అనుభవపూర్వకంగా ఈ పుస్తకంలో వివరించబడింది. ఇది గ్లోబల్ పావర్టీకి మార్కెట్ ఆధారిత పరిష్కారాలు మరియు సమగ్ర అభివృద్ధి పథకాల ప్రణాళికల మధ్య బేధాలను వివరిస్తుంది. ఈ పుస్తకం విధానకర్తలకు, దాతలకు, కార్యకర్తలకు, సహాయ కార్యకర్తలు ఎవరైతే ప్రపంచ పేదరిక నిర్మూలన ఆలోచనలో ఉన్నవాళ్ళకు ఉపయోగకరంగా ఉంటుంది. ✱

లేటెస్ట్ పుస్తకం

## అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్



**రచయిత:** చంద్ర శేఖర్ ప్రసాద్

1947 సం॥రం వరకు భారతదేశ వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి, స్వాతంత్రానికి ముందు భారతదేశ వ్యవసాయ రంగం మరియు అభివృద్ధి విధానాల గురించి ఈ పుస్తకం వివరిస్తుంది. ఇది వాణిజ్యం, బహిరంగ మార్కెట్ విధానాలు అనగా రైతులకు రాయితీల కల్పనలో వ్యవసాయం బీమా మరియు ఋణాలు, సాంకేతిక అనుకరణ వంటి విధానాలు అమలులో ప్రభుత్వం యొక్క పాత్ర ఏవిధంగా ఉండేదని వివరిస్తుంది. ఇవేకాకుండా ప్రభుత్వం ఈ మధ్యకాలంలో వ్యవసాయానికి అనుకూలంగా చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తుంది. ఇది 1947-2009 సం॥రాల వరకు భారతదేశ వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిలో విజయాల యొక్క వార్షిక సమీక్షను అందిస్తుంది. అలాగే ప్రభుత్వం చేపట్టే పథకాలు, మరియు ముఖ్యమైన కథనాలను వివరిస్తుంది. ఈ పుస్తకం ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ విధానాలు మరియు వాణిజ్యంపై ఆసక్తి ఉన్నవారికి, విద్యార్థులకు, విశ్లేషకులకు, విధాన కర్తలకు మార్గదర్శకంగా ఉంటుంది. ✱

### ఈ-వనరులు

విలువ గొలుసు – http://www.aksharakriti.org/magazines/doc_download/498-turmeric-value-chain-analysis-1

ఉపరంగం – http://www.aksharakriti.org/magazines/doc_download/497-cgfishery-subsector-analysisds

ఈ-పుస్తకం – http://www.fao.org/forestry/11742-05b60efb2faaa9b44869903e92486360e.pdf

వీడియో – https://www.youtube.com/watch?v=2YwId3-dWNk

### అనుబంధాలు

బృహత్ ప్రయత్నం : సహకార ఉద్యమం

http://aksharakriti.org/magazines/doc_download/502-jeevanopadhulucooperative-movementdec-2015

క్షేత్రం : ఈశాన్య ప్రాంతం

http://aksharakriti.org/magazines/doc_download/501-jeevanopadhulukshetramnortheast-region-december-2015

### ఈ-కోర్సు

ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: 159 - 185

http://www.aksharakriti.org/magazines/doc_download/494-e-coursedecember-15

# 'యోగ'క్షేమం

*మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు ! క్రిస్‌మస్ శుభాకాంక్షలు !*
*నూతన సంవత్సర శుభాకాంక్షలు !*

వసుధైక కుటుంబం. దక్షిణాసియా యూనియన్, యూరోపియన్ యూనియన్‌లా (ఆర్థిక, మరియు/లేదా సాంస్కృతిక) మారడం సాధ్యమేనా? భారత్ వర్ష్ లేదా అఖండ్ భారత్ సాధ్యమయ్యేనా? అవి నిజంగా సాధ్యమేనా? లేదా కేవలం ఊహలేనా?

జాన్ మ్యాక్స్‌వెల్ రచించిన 'ద కంప్లీట్ 101 కలెక్షన్' ప్రతి నాయకుడు తెలుసుకోవాల్సిన వాటి గురించి చర్చిస్తుంది:

• దృక్పథం అనేది ఒక బృందంలో చాలా ముఖ్యపాత్ర పోషిస్తుంది.

• కేవలం నైపుణ్యం మాత్రమే ఉంటే సరిపోదు.

• దృక్పథం, సామర్థ్యం రెండూ కలిసి మెలిసి నడుస్తాయి.

• విజయానికి, వైఫల్యానికి మధ్య తేడా కేవలం దృక్పథం మాత్రమే.

• మన దృక్పథాన్ని మార్చుకోవడం సాధ్యమే కానీ అందుకు మన తరపు నుంచి అంగీకారం, నమ్మకం, ముందస్తు ప్రణాళిక, ఆలోచనా విధానంలో మార్పు, కృషి అవసరం.

• వైఫల్యాలతో మనం చేసే అతి పెద్ద పోరాటం బయట కాదు, లోపల జరుగుతుంది.

• ప్రతికూల పరిస్థితులను స్వీకరించండి. అవి మిమ్మల్ని గట్టిపరుస్తాయి. దాని వల్ల మనం పరిణితి చెందుతాం. మన ప్రదర్శన మెరుగుపడుతుంది. మనకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి. కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయి. అది మనకు ప్రేరణ కూడా ఇస్తుంది.

• విజయవంతమైన ప్రతి వ్యక్తి ఒకప్పుడు విఫలమైనవారే. అయితే వారు తమను తాము విఫలురుగా భావించలేదు.

• విజయవంతమైన వ్యక్తి ప్రజలకు విలువిస్తాడు. కృషిని గౌరవిస్తాడు. మెరుగైన ప్రదర్శనకు బహుమతినిస్తాడు. తిరస్కారాన్ని తిరస్కరిస్తాడు. వైఫల్యాన్ని ఒక తాత్కాలిక సంఘటనగా పరిగణిస్తాడు. తన అంచనాలను వాస్తవానికి దగ్గరగా ఉంచుకుంటాడు. తన బలాలపై దృష్టి కేంద్రీకరిస్తాడు. తన విధానాలను మార్చుకుంటూ పడిన ప్రతిసారీ అంతే వేగంతో తిరిగి లేస్తాడు.

• జీవితం యొక్క ప్రయోజనాన్ని తెలుసుకోవడమే విజయం. వీలైనంత సామర్థ్యాన్ని పెంపొందించుకునేందుకు కృషి చేయడం, ఇతరుల విజయం కోసం బీజాలు వేయడం.

• పైకి వెళ్లడానికి మనం కొన్ని వదులుకోవాలి.

• ఎదుగుదల అనేది మన అంతరంగం లోలోపలి నుంచి రావాలి.

• మనం ఈ రోజు ఉన్నదానికన్నా రేపు మరింత మెరుగ్గా ఉందాం.

• నాయకత్వం ఎంత ఉన్నత స్థితిలో ఉంటే, ప్రభావం అంత ఎక్కువగా ఉంటుంది.

• నాయకత్వం అనేది రోజూ మెరుగవుతుంది. కేవలం ఒక్కరోజులో కాదు.

• నేర్చుకునేవారే నాయకులు. నేర్చుకోవడమన్నది ఒక నిరంతర ప్రక్రియ. అది అంతర్గత క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఫలితం.

• నాయకులు వారికై వారే క్రమశిక్షణ కలిగిన వారు. వారు 20/80 నియమాన్ని అనుసరిస్తారు. ప్రభావం, సామర్థ్యం మీద అదే క్రమంలో దృష్టి పెడతారు.

• విశ్వసనీయతే పునాది. దానికి దూరదృష్టి అనేది దారి చూపుతుంది.

• నాయకత్వానికి నిజమైన కొలబద్ధ ఎంత ప్రభావవంతంగా ఉన్నామనేది. అంతకు మించి వేరేది లేదు, అంతకన్నా తక్కువ లేదు. నిర్వహణా కాదు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కాదు, విజ్ఞానమూ కాదు, మార్గదర్శనం కాదు, స్థితి కాదు. నాయకుడన్న వాడు వీటన్నిటి కలయిక.

• నాయకత్వంలోని వివిధ స్థాయిలు – స్థితి (అనుసరింపు), సంబంధాలు (వారిని అనుసరించాలి, ప్రేమించాలి), ఫలితాలు (అనుసరించడం మంచిది, ఆరాధాన), ప్రజల అభివృద్ధి (అనుసరించేలా సాధికారత, విశ్వాసం), వ్యక్తిగత హోదా (అనుసరించకుండా ఉండలేము)

• మనం ఎంత పైకి వెళితే, అంత ఎక్కువ సమయం తీసుకుంటుంది, అంత ఉన్నత స్థాయి నిబద్ధత అవసరమవుతుంది. నేతృత్వం వహించడం సులభమవుతుంది. ఇతరులను ఉన్నత స్థానానికి తీసుకెళ్లడం సాధ్యపడుతుంది.

• నాయకుని విలువ అతని వారసత్వం మీద, తర్వాత తరాల మీద ఆధారపడి ఉంటుంది.

• నాయకత్వ శాసనాలు (అయినా సరే') –

ప్రజలు అసంబద్ధంగా, అహేతుకంగా, స్వార్థపరత్వంతో ఉంటారు –అయినా సరే వాళ్లను ప్రేమించాలి.

ప్రజలకు నువ్వు మంచి చేస్తే దాని వెనుక ఏవో కారణాలు ఉన్నాయని అనుమానిస్తారు – అయినా సరే, మంచే చెయ్యి.

నువ్వు విజయం సాధిస్తే, కపట స్నేహితులను, శత్రువులను సంపాదించు కుంటావు. అయినా సరే, విజయం సాధించు.

నువ్వు ఈ రోజు చేసిన మంచిని బహుశా రేపటికి మరచిపోవచ్చు. అయినా సరే – మంచే చెయ్యి.

నిజాయితీ, నిష్కర్ష వల్ల నువ్వు దెబ్బ తినవచ్చు. అయినా సరే – నువ్వు నిజాయితీ, నిష్కర్షగా ఉండు.

అతి గొప్ప ఆలోచనలు కలిగిన గొప్ప వ్యక్తి అతి సంకుచితంగా ఆలోచించే అతి చిన్న మనిషి చేత కాల్చివేయబడవచ్చు. అయినా సరే – ఉన్నతంగానే ఆలోచించు.

ప్రజలు పెద్దగా పట్టించుకోని వారి పక్కనే ఉంటారు కానీ ఎక్కువ ప్రచారంలో ఉన్నవారినే అనుసరిస్తారు. అయినా సరే – పెద్దగా పట్టించుకోని వారి కోసం పోరాడు.

నువ్వు ఏళ్ల తరబడి నిర్మించుకున్నది ఒక్క రాత్రిలో కూలిపోవచ్చు. అయినా సరే – నిర్మించడం ఆపకు.

ప్రజలకు నిజంగా సహాయం అవసరముండవచ్చు, నువ్వు సహాయం చేస్తే నీపై దాడి చేయవచ్చు. అయినా సరే – సహాయం చేయడం ఆపకు.

నీ దగ్గర ఉన్న ఉత్తమమైన వాటిని ఈ ప్రపంచానికి అందివ్వు, అప్పుడు నీ ముఖం పగలకొట్టవచ్చు. అయినా సరే – ఈ ప్రపంచానికి నీ దగ్గర ఉన్న ఉత్తమమైన వాటిని ఇవ్వడం మానకు.

ఉత్తమమైనది సాధ్యమైతే, కేవలం మంచిదానితో సరిపుచ్చుకోకు.

* ప్రజలను విశ్వసించడమన్నది వారు తమ సామర్థ్యాల మేరకు రాణించడానికి ప్రేరేపించడంలో కీలకంగా పనిచేస్తుంది

* ఎక్కడైతే మాటలు, చేతలకు మధ్య సంబంధం కుదురుతుందో – అప్పుడు ప్రజలు వారిని విశ్వసిస్తారు.

* సేవ చేసే నాయకుడు ఇతరులను ముందు పెట్టి, ప్రేమతో వారికి సేవ చేస్తాడు.

* గొప్ప నాయకులు వెతికి మరీ సామర్థ్యం కలిగిన వారిని గుర్తిస్తారు. ఆ తర్వాత వారిని మంచి నాయకులుగా తీర్చిదిద్దుతారు. ఐదు దశలలో – నమూనా, మార్గదర్శకత్వం, పర్యవేక్షణ, ప్రేరణ, వృద్ధి చేయడం – వారికి బాధ్యతలు, అధికారం, జవాబుదారీతనం అప్పగించడం.

* నాయకులు ఇతరుల అభివృద్ధికి అంకితమయ్యేలా వారిని తీర్చిదిద్దడం.

* మనం నాయకులుగా తయారవుతూ, నాయకత్వ సంఖ్యను పెంచడం మన ముందున్న కర్తవ్యం. అందుకు సిద్ధమవుదాం.

ఇదే నాయకయోగం.

మనం అక్కడికి చేరుకోగలమా? **ఆత్మయోగను అనుసరిస్తే అది సాధ్యమే.** అందుకు మనం సిద్ధంగా ఉంటే! అందుకు మనం కోరుకుంటే! మన లక్ష్యంపై మనకు స్పష్టత ఉంటే! మనం లక్ష్యాన్ని, భవిష్యత్తును చూడగలిగితే! మనకంటూ ఒక ముందస్తు ప్రణాళిక ఉంటే! మనం తాత్కాలిక వైఫల్యాల చేత ప్రభావితులం కానట్లైతే! మనం మన కృషిని నిరాంటకంగా కొనసాగిస్తే! మనం నేర్చుకోవడాన్ని, అభ్యాసాన్ని ఆపకపోతే! మనం ఈ విశ్వాన్ని ప్రేమిస్తే! మనం ఈ విశ్వానికి కట్టుబడి ఉంటే! మనల్ని మనం అధిగమించగలిగితే ! మనం ప్రజలపైన, ఈ విశ్వంపైన నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి ఉంటే! అంకితభావం కలిగిన నాయకుడు చూపే దారి సరాసరి ఆ విశ్వానికి దారి తీస్తుందని కృష్ణుడంటాడు.

మా యోగప్రపంచంలోకి రండి– స్వేచ్ఛాయుత, ఆనందమయ సేవా ప్రవాహంలో మిమ్మల్ని మీరు కోల్పోయేందుకు – **కర్మయోగసిద్ధి** వైపుకు. అందుకు మీరెన్నడూ చింతించరు.

**–జి. మురళీధర్** ✷





అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లి॥ జీవనోపాధులు మరియు అభివృద్ధి రంగంలో 6 నెలల ఇంటర్న్‌షిప్‌ల కోసం ఆహ్వానిస్తుంది. ఆసక్తిగల అభ్యర్థులు మీ CVలను పంపించగలరు.

ఈ మెయిల్: laxman26@gmail.com

aksharakriti@gmail.com, jeevanopadhulu@gmail.com